www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి భద్రాద్రి

శనివారం | 31 | మే | 2025 పేజీలు 8

## రాష్ట్ర అవతరణ వేడుకలను అట్టహాసంగా నిర్వహించాలి



-ఎండ తీవ్రతను తట్టుకునేలా కూలర్ల ఏర్పాటు
-వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

2లో



ఆసుపత్రుల్లో స్టంట్ల మాయాజాలం

# స్టంట్ రేటెంత.. వసూలు చేసేదెంత..

కరువైన వైద్యాధికారుల పర్యవేక్షణ

వైద్యం మాటున హద్దులు దాటిన దోపిడీ



మారిన ఆహారపు అలవాట్లు, జీవనశైలి తదితర కారణాలతో గుండెజబ్బుల భారీనపడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. జబ్బులకు తగిన విధంగానే వైద్య రంగంలో అధునాతన చికిత్స పద్దతులు వచ్చాయి. మూసుకుపోయిన రక్తనాళాలను తెరిచేందుకు ప్రైమరీ ఎంజియోప్లాస్టీ, సాధారణ ఎంజియో ప్లాస్టీ వాడడం సహజమని ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా అందిస్తున స్టంట్లకు విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న స్టంట్లకు జీవిత కాలం విషయంలో తేడా లేదని ఖరీదైన స్టంట్ వేసుకున్నంత మాత్రాన రోగి జీవితకాలం పెరుగుతుందన్నది అపోహ మాత్రమేనని గుండె జబ్బుల వైద్య నిపుణులు చెబుతున్నారు. అయినప్పటికీ ఏదో ఒక మాయ చేసి వీలైనంత దండుకోవడం ఆసుపత్రులకు అలవాటుగా మారింది. పొరపాటున గుండెనొప్పి అంటే చాలు లేనిపోని హడావుడి సృష్టించి అరగంటలో వైద్యం అందించకపోతే ప్రాణం పోతుందన్న సీన్ క్రియేట్ చేసి అందిన కాడికి దండుకుంటున్నారు. అసలు స్టంట్ రేటెంత, వైద్యానికయ్యే ఖర్చు ఎంత, వసూళ్లు చేసేదెంత అన్న దానిపై నియంత్రణ లేదు. కొందరు ప్రైవేటు ఆసుపత్రుల నిర్వహకులు శృతిమించిన దోపిడీకి పాల్పడుతుంటే వైద్య ఆరోగ్య శాఖ సూప్తా చేతనావస్థలో ఉంది. మరి రోగులకు దన్నుగా నిలిచేదెవరో...?

2లో

-ప్రజాపక్షం/ఖమ్మం

## పులిగుండాల ప్రాజెక్టును
# ఏకో టూరిజంగా అభివృద్ధి చేస్తాం..



ప్రజాపక్షం/పెనుబల్లిః రాష్ట్రంలో ఏకో టూరిజం గా మూడు జిల్లాల్లోని ప్రాంతాలను ప్రభుత్వం గుర్తించిందని వాటిని టూరిజం ప్రాంతంగా అభివృద్ధి పరుస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కలిసి శుక్రవారం పులిగుండాల ప్రాజెక్టు ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో నిజామాబాద్, వికారాబాద్, ఖమ్మం జిల్లాలో ఏ కోటూరిజంగా అభివృద్ధి పరచటానికి ఈ ప్రాంతాలు అరువుగా ఉన్నాయని మంత్రి తుమ్మల అన్నారు. అన్నిటి కన్నా పులిగుండాల ప్రాంతంలో కనిగిరి గుట్టలకి ఆనుకొని సుమారు 30 వేల హెక్టార్ల అటవీ ప్రాంతం ఉందని చుట్టూ ఎత్తైన కొండలు గుట్టలు ఉన్నాయని ఈ ప్రాంతంలో ఎన్నో రకాల జంతువులు, పక్షులు స్వేచ్ఛగా తిరుగుతున్నాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ ప్రాంతాన్ని ఏకో టూరిజం గా అభివృద్ధి చెందితే ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని, అదే విధంగా పరోక్షంగా ఎంతోమంది వ్యాపారాల ద్వారా అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఆయన

**మంత్రి తుమ్మల**

మిగతా 2లో..

## మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతర కృషి



**-తాగునీరు, విద్యుత్, రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత**
**-కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని**
**-ఉమ్మడి చుంచుపల్లి జిపిలో రూ.3.58కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు**

ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ : అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారం, సమిష్టి కృషితో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకుందామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని చుంచుపల్లి మండలం విద్యానగర్, వెంకటేశ్వర కాలనీ, రామాంజనేయ కాలనీ, ఎన్‌కె నగర్, నంద తండా గ్రామ పంచాయతీల పరిధిలో రూ.3.58కోట్ల ఈజీఎస్, సబ్ ప్లాన్ నిధులతో చేపట్టనున్న రోడ్లు డ్రైనేజి పనులకు శంకుస్థాపన, పూర్తయిన పనులకు ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిని శంకుస్థాపన, ప్రారంభోత్సవ సభల్లో కూనంనేని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజావసరాలను గుర్తించి నిధుల మంజూరుకు కృషి జరుగుతోందని ప్రాధాన్యత క్రమంలో పనులను పూర్తిచేస్తున్నామని తెలిపారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టిసారించామని, కనీస అవసరాలైన త్రాగునీరు, విద్యుత్, రోడ్లు, డ్రైనేజీలు వంటి వాటికి ప్రాధాన్యత

మిగతా 2లో..

# స్టంట్ రేటెంత.. వసూలు చేసేదెంత..?

ప్రజాపక్షం/ఖమ్మం : మారిన కాలమాన పరిస్థితులు , ఆహారపు అలవాట్ల నేపథ్యంలో పెరిగిన వ్యాధులకు అనుగుణంగా వైద్య చికిత్సలు కూడా అందుబాటులోకి వచ్చాయి. కానీ వైద్యం పొందాలంటే ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి. ఆసుపత్రుల నిర్వాహకుల నోటికి దండం పెట్టి బిల్లులు చెల్లించాల్సిందే. గుండెజబ్బుల బారినపడుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే కరోనరి ధమనుల్లో ఏదైనా అవరోధం ఏర్పడినప్పుడు రక్త ప్రవాహానికి ఆటంకం కలుగుతుంది. ఎక్కడ ఆటంకం కలుగుతుందో దానినే బ్లాక్స్ అని పిలుస్తుంటారు. ఒక జిగురు పదార్థంతో కూడిన కొవ్వు ఏర్పడడం వల్ల బ్లాక్స్ ఏర్పడుతుంటాయి. ఈ బ్లాక్స్ ఫ్లేక్ లోపలి వైపు అంచుకు అతక్కుని పేరుకుపోతూ రక్త సరఫరాకు ఆటంకంగా మారడమే గాక ఒక్కోసారి పాక్షికంగా రక్త సరఫరాను అడ్డుకుంటాయి. అప్పుడు గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. ఈ సమస్యను నివారించేందుకు నిరంతరంగా రక్త సరఫరా జరిగేందుకు ఉపయోగించే ప్రక్రియనే యాంజియో ప్లాస్టీ, ట్రాన్స్‌లూమినల్ కరోనరి యాంజియో ప్లాస్టీ లేదా పెర్క్యూటేనియస్ కరోనరి ఇంటర్వేన్షన్ అని కూడా పిలుస్తుంటారు. మూసుకుపోయిన గుండె రక్త నాళాలను తెరిచేందుకు స్టంట్ వేస్తుంటారు. ఆరోగ్య శ్రీ పథకంలో వేస్తున్న స్టంట్లకు, విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న స్టంట్లకు జీవిత కాలం విషయంలో పెద్ద తేడా లేకపోయినా విదేశీ పేరుతో అధిక మొత్తం గుంజేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇక అసలు ఈ స్టంట్ల రేటెంత అన్నది ఒక మాయాజాలం. ఒక ఆసుపత్రిలో రూ. 70వేలు తీసుకుంటే అదే స్టంట్‌కు మరో ఆసుపత్రిలో రూ. 1,80,000 తీసుకుంటున్నారు. స్టంట్‌లో తేడా లేకపోయినా కొనుగోలులో ఎందుకు తేడా వచ్చిందంటే సమాధానం ఉండడం లేదు. ఛాతీ నొప్పితో ఆసుపత్రికి వస్తే ప్రథమ చికిత్స అందించి వెంటనే రూ. 17వేలు విలువ చేసే వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్త నాళాల్లో బ్లాక్ ఏర్పడిందని వెంటనే స్టంట్ వేయాలని లేకపోతే ప్రాణం పోతుందని పక్కన ఉన్న బంధువులను ఒక రకంగా భయపెట్టి హడావుడి సృష్టిస్తారు. ఒకవేళ వారు చెప్పిన మొత్తం చెల్లించకపోతే ప్రాణం దక్కదేమోనని అడిగినంత సమర్పించుకోవడం జరుగుతుంది.

**మా కెంత మీ కెంత...**

పొరపాటున ఏ రోగి అయిన ఆర్‌ఎంపి సాయంతో వచ్చాడంటే డబుల్ బాదుడే. ఖమ్మం వైరా రోడ్డులోని పాత రిజిస్టర్ ఆఫీస్ సందులో గల ఒక ఆసుపత్రికి బోనకల్ మండలానికి చెందిన ఓ వ్యక్తి ఛాతీ నొప్పితో వచ్చాడు. పైన పేర్కొన్నట్లు హడావుడి సృష్టించి రూ. 1.80 లక్షలు గుంజిపారేశారు. ఇదేమని ఆయన బంధువులు, కొందరు పెద్ద మనుషులు అడిగితే ఆ ఆసుపత్రి నిర్వాహకుడు అగ్గిమీద గుగ్గిలం అయ్యాడు. అసలు స్టంట్ రేటెంత అంటే నీళ్లు నమిలాడు. రూ. 70వేల స్టంట్‌కు రూ. 1.80 లక్షలు గుంజారంటే పరిస్థితి ఏవిధంగా ఉందో ఆలోచించవచ్చు. చివరగా ఆయన చెప్పొచ్చేదేమిటంటే నేను బిల్లు తగ్గిస్తే మరి ఆర్ ఎంపికి ఎవరు ఇవ్వాలి అని ప్రశ్నించడం విడ్డూరంగా ఉంది. ఎవరికో కమిషన్ ఇవ్వడం కోసం రోగులను పీల్చిపిప్పి చేయడం ఏమిటంటే ఎక్కడ చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ అడ్డంగా వాదించాడు. ఇది ఒక ఆసుపత్రికో ఒక రోగికో పరిమితం కాలేదు. చాలా ఆసుపత్రుల్లో ఇదే తంతు. అసలు వైద్యానికి అయ్యే ఖర్చు ఎంత అన్నది కాదు. రోగి కట్టే స్థాయి ఎంత, అతని వద్ద నుంచి ఎంత గుంజుకోవచ్చునన్నదే ఇప్పుడు ఆసుపత్రుల నిర్వాహకుల ఆలోచనగా మారింది. వైద్య రంగంలో తలమానికంగా ఉన్న ఖమ్మం నగరంలో కొందరి శృతి మించిన దోపిడీ రోగుల పాలిట శాపంగా మారింది. ఏ వైద్యమైనా కాసులకు కక్కుర్తి పడుతున్నారు. ఒక్కొక్కరు మూడు నాలుగు పేర్లతో ఆసుపత్రులు నిర్వహిస్తూ అడ్డంగా దోపిడీ చేస్తున్నారు. ఇదే సమయంలో ఆర్థిక పరిస్థితులను గమనించి అతి తక్కువ ఖర్చుతో వైద్య సాయం అందించి బీద బిక్కి పట్ల సానుభూతితో వ్యవహరించే ప్రైవేటు ఆసుపత్రుల యజమాన్యాలు కూడా ఉండడం గమనార్హం. సెకన్డ్ హ్యాండ్ పట్టుకుంటే డబ్బు సంపాదించడానికి అన్న ధోరణితో వ్యవహరించే వారిని ఎవరు నియంత్రించాలన్నదే ఇప్పుడు ప్రజలను వేధిస్తున్న ప్రశ్న.

**అసలు వైద్యాధికారుల పర్యవేక్షణ ఏది...**

ప్రైవేటు ఆసుపత్రుల్లో పరీక్షల మొదలు ఐసియు వరకు దేనికి ఎంత వసూలు చేయాలనే బోర్డులు ఉంటాయి. వాటిని అతిక్రమిస్తే చర్యలుంటాయన్న హెచ్చరికలు పక్కనే ఉంటాయి. కానీ అవి ఎప్పుడు గోడకు అలా వ్రేలాడుతూనే ఉంటాయి. ఆ బోర్డులో ఉన్న ప్రకారం వసూలు చేయడం జరగదు. అదే సమయంలో చర్యలు తీసుకున్న దాఖలాలు ఉండవు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన తర్వాత కంప్యూటర్ బిల్లులు ఇచ్చే ఆసుపత్రుల సంఖ్య వేళ్ల మీద లెక్కపెట్టవచ్చు. అంత తెల్ల కాగితంపై పెన్నుతో రాయడం ఇది ఫలానా ఆసుపత్రి బిల్లు అంటే అసలు ఆ రోగే మా ఆసుపత్రిలో చేరలేదని బుకాయించడం అలవాటుగా మారింది. ఇంత జరుగుతున్న వైద్య ఆరోగ్య శాఖ ఏమి చేస్తుందంటే ఏమి చేయడం లేదన్న సమాధానమే వస్తుంది. అసలు ఆసుపత్రులకు అనుమతులు ఉన్నాయా, అర్హత గల వైద్యులే పని చేస్తున్నారా, ల్యాబుల నిర్వాహణ ఏమిటి, ఎంత వసూలు చేస్తున్నారు, రోగి చెల్లించిన మొత్తానికి రశీదులు ఇస్తున్నారా అని పట్టించుకున్న నాధుడే లేడు. వైద్య ఆరోగ్యశాఖ పరిస్థితి ఎద్దు ఈనిందంటే గాటికి కట్టేయ్యమన్నట్లుగా ఉంది. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో వైద్యం ఇప్పుడు అతి పెద్ద వ్యాపారంగా మారింది. అదే సమయంలో దోపిడీ కూడా తారా స్థాయికి చేరింది. రోగుల రక్త మాంసాలను పీలుస్తున్న ఈ వైద్య జలగలపై పర్యవేక్షణ కొరవడింది. వైద్య ఆరోగ్య శాఖంటే ఎప్పుడో ఒకసారి మంత్రులు వచ్చినప్పుడు కనపడడం తప్ప ఆరునెలల కాలంలో ఖమ్మంలో ఒక ఆసుపత్రిని తనిఖీ చేసి అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఆరునెలలు అంటే తప్పేమో అసలు చర్యలే లేవన్నది నిజం. ప్రజా సంక్షేమం, అభివృద్ధి అంటూ గొంతు చించుకునే నేతలు, శృతిమించిన వైద్య దోపిడీపై దృష్టి సారించడంతో పాటు సూప్రా చేతనావస్థలో ఉన్న వైద్య శాఖను తట్టిలేపితే ప్రజలకు కాస్త ఊరట కలుగుతుంది. లేకుంటే వైద్యం కోసం ఆస్తులు అమ్ముకుని బతకాల్సి వస్తుంది.

# రాష్ట్ర అవతరణ వేడుకలను అట్టహాసంగా నిర్వహించాలి

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : జూన్ రెండున జరగనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించేలా ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పోలీస్ పరేడ్ మైదానంలో జూన్ రెండున నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. వాతావరణ పరిస్థితిని బట్టి తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు వేదికను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, ఆకర్షణీయంగా ఉండాలని తెలిపారు. వేడుకలకు సౌండ్ సిస్టం ఏర్పాటు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండాలని, విఐపి, ప్రజలకు, విద్యార్థులకు గ్యాలరీలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా ఆహ్వానం అందాలన్నారు. వేడుకలకు సంబంధించి మినిట్ టూ మినిట్ ప్రోగ్రాం షెడ్యూల్ తయారు చేసుకోవాలన్నారు. ముఖ్య అతిథి గౌరవ వందన స్వీకరణ, జాతీయ పతాకావిష్కరణ, తెలంగాణ గీతం ఆలాపన, ముఖ్య అతిథి సందేశం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాలపై శకటాల ప్రదర్శన, పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, స్టాల్స్ సందర్శన పక్కాగా ప్లాన్ చేసుకోవాలన్నారు. ఎండ తగలకుండా వేడుకలకు వచ్చే వారి కోసం పూర్తి స్థాయిలో టెంట్లు వేయాలని, ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని అన్ని గ్యాలరీలలో వేడిని తట్టుకునేలా కూలర్లు ఏర్పాటు చేయాలన్నారు. వర్షాభావ పరిస్థితి ఉంటే అందుకు తగినట్లు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. విఐపిలకు ప్రత్యేకంగా రీఫ్రెష్‌మెంట్, స్నాక్స్ ఏర్పాటు చేయాలని వేడుకలకు వచ్చే ప్రజలకు కూడా రీఫ్రెష్‌మెంట్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం సిటింగ్ ఏర్పాటు, ప్రెస్ గ్యాలరీ, త్రాగునీరు, పండ్లు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ శాఖల ద్వారా ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరిస్తూ స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని, ప్రతి శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌వో పద్మశ్రీ, పోలీస్ అడ్మిన్ అదనపు కామరాజు, అర్బన్ తహసీల్దార్ సైదులు, ఆర్‌ఐ వహీద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పులిగుండాల ప్రాజెక్టును ఏకో టూరిజంగా అభివృద్ధి చేస్తాం..

(మొదటిపేజీ తరువాయి)



అన్నారు. ఈ ప్రాంతంలో పోడు భూములు పేరు చెప్పి అడవులు నరికితే సహించేది లేదని, అందుకు తగిన విధంగా అటవీశాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, అడవులను నరికితే అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవలసి వస్తుందని అటవీ శాఖ అధికారులను ఆయన హెచ్చరించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ పులిగుండాల ప్రాంతం ఆహ్లాదకరంగా ఉందని పర్యాటకులు వీక్షించే విధంగా అధికారులు తగిన ప్రణాళికలో సిద్ధం చేసుకోవాలని పర్యాటకులకు అసౌకర్యం లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆమె అన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యటించేందుకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం సిపి సునీల్ దత్, అటవీశాఖ, రెవిన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జూన్ 3 నుంచి భూభారతి సదస్సులు షురూ..!



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యలను పరిష్కరించ దానికి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూభారతి సదస్సులకు సమయం సిద్ధ మయ్యింది. రెవిన్యూ అధికారులే రైతుల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకొని పరిష్కరించనున్నారు. ఇందులో భాగంగా మిస్సింగ్ సర్వే నెంబర్, పెండింగ్ మ్యుటేషన్, సక్సెషన్, సర్వేనెంబర్ మిస్‌మ్యాచ్, భూమి రికార్డుల్లో తప్పు, అర్హత కలిగిన పత్రాలు ఉండి రికార్డులలో నమోదు అవ్వకపోవడం వంటి సమస్యలతో పాటు తదితర సమస్యలు పరిశీలించనున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రాంప్రసాద్ మాట్లాడారు...ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పంచాయతీ,రైతు వేదికలలో కొనసాగుతాయన్నారు. కావున సమస్యలు ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**- సమస్యలున్న రైతులు సద్వినియోగం చేసుకోవాలి: తహశీల్దార్ రాంప్రసాద్**

**టీం-1, టీం-2లుగా బృందాలు...**

తహశీల్దార్ పి.రాంప్రసాద్ పర్యవేక్షణలో గ్రామ సభల నిర్వహణకు గాను రెండు టీంలను ఏర్పాటు చేశారు. టీం1లో ఎలక్షన్ డీటీ రవీందర్, ఆర్ఐ1 ప్రసాద్, సర్వేయర్ సతీష్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కె. వసంత, జూనియర్ అసిస్టెంట్ ఖాదర్‌పాషా, ఆర్ఐసీ అసిస్టెంట్ సువర్ణ, ఓఎస్ ఎష్‌కే అబ్దుల్ హమీద్...టీం2 లో డీటీ సంపత్‌కుమార్, ఆర్ఐ2 కాంతి కుమార్, సర్వేయర్ సతీష్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పి. ఉషా, జూనియర్ అసిస్టెంట్ పి.సందీప్, రెవిన్యూ అసిస్టెంట్ సిహెచ్ ఆశజ్యోతి, ఓఎస్ కె,రాధలను బృందాలుగా విభజించారు.

**భూభారతి సదస్సులు వేళలు..**

టీం1 ఆధ్వర్యంలో జూన్3న ఉదయం 9నుంచి సాయంత్రం 5గంటల వరకు బారుగూడెం జీపిలో , 4వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్రం 5వరకు గుర్రాలపాడు జీపిలో, 5వ తేదీ ఉదయం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు ఆరెంపుల జీపిలో, 6వ తేదీన ఆరెకోడు జీపిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు, ఆరెకోడుతండ జీపిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్ర 5 వరకు,9వ తేదీ ఉదయం 9నుంచి మధ్యాహ్నం 1వరకు చింతపల్లి జీపిలో, మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5వరకు గొల్లగూడెం జీపిలో, 10వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్రం 5 వరకు ముత్తగూడెం జీపిలో, 11వ తేదీ ఉదయం 9 నుంచి సాయంత్రం 5వరకు కొండాపురం జీపిలో, 12వ తేదీ ఉదయం 9 నుంచి సాయంత్రం 5వరకు తల్లంపాడు జీపిలో, 13వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్రం 5వరకు రైతువేదికలో, 14వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్రం 5వరకు గుదిమళ్ల జీపిలో, 16వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్రం 5వరకు వెంకటగిరి జీపిలో, 17వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్రం 5వరకు తెల్దారుపల్లి జీపిలో, 18వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్రం 5వరకు మద్దులపల్లి జీపిలో, 19వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్రం 5వరకు ఏదులాపురంలోని పంచాయతీగ్రౌండ్‌లో, 20వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్రం 5వరకు పెద్దతండలోని ప్రియదర్శిని కాలేజీలోని ఓపెన్ గ్రౌండ్‌లో, టీం 2 ఆధ్వర్యంలో జూన్3వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్రం 5వరకు పల్లెగూడెం పంచాయతీలో, 4వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్రం 5వరకు తనగంపాడు జీపిలో, 6వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్రం 5వరకు కస్నాతండ జీపిలో, 9వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్రం 5వరకు కాచిరాజుగూడెం జీపిలో, 10వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్రం 5వరకు గోళ్లపాడు జీపిలో, 11వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్రం 5వరకు పోలేపల్లి జీపిలో, 12వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్రం 5వరకు దారేడు జీపిలో, 13వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్రం 5వరకు పడమటితండలోని ఎంపిపిఎస్ స్కూల్‌లో, 14వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్ర 5వరకు కామంచికల్ జీపిలో, 16వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్రం ఎం.వీ.పాలెం జీపిలో, 17వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్రం 5వరకు తీర్థాల జీపిలో, 18 ఉదయం 9నుంచి సాయంత్రం 5వరకు పోలిశెట్టిగూడెం జీపిలో, 19వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్రం 5వరకు మంగళగూడెం జీపిలో నిర్వహించనున్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతర కృషి

(మొదటిపేజీ తరువాయి)

కల్పిస్తున్నామని, ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు చేరవేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి అధికారులతోపాటు, ప్రజలు దృష్టి సారించాలని, నాణ్యతతో పనులు జరిగేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడివో శుభాషిణి, ఎమ్మార్వో కృష్ణ, వివిధ శాఖల అధికారులు, సత్యనారాయణ, నాగేందర్, రాయల వెంకటేశ్వర్లు, రవి, నర్సింహారావు, గుప్తా, వసంత, శ్రీనివాసరెడ్డి, రమేష్,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, నాయకులు పొలమూరి శ్రీను, జక్రయ్య, భాగం మహేశ్వరరావు, భాగం మాధవరావు, రాంజీ, పాల్, శ్రీనివాసరెడ్డి, బిక్కసాని నాగేశ్వర్రావు, నాని, అజయ్, బషీర్, యాకూబి, రతన్, వేదాద్రి, యాంద్ర మహేష్, నరేష్, , జమలయ్య, కృష్ణయ్య, రాజేష్, వీరు, కొండా ప్రసాద్, సూరమ్మ, కిట్టు, పిడుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.





రంగారెడ్డి జిల్లా చేవేళ్లలో జరుగుతున్న జనసేవాదళ్ రాష్ట్ర స్థాయి శిక్షణా శిబిరంలో మాట్లాడుతున్న జన సేవాదళ్ ఖమ్మంజిల్లా ఇంచార్జి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణకుమార్

# విపత్తు సమయంలో ప్రణాళిక ప్రకారం పని చేయాలి

**-300 మంది వాలంటీర్లకు ఆపదమిత్ర శిక్షణ**
**-కలెక్టరేట్‌లో 1077 నెంబర్‌తో కంట్రోల్ రూము**
**-విపత్తు నిర్వహణపై కలెక్టర్ సమావేశం**






**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** విపత్తు సమయంలో ప్రణాళిక ప్రకారం పనిచేస్తే ప్రజల ప్రాణ, విలువైన, ముఖ్యమైన పత్రాలు నష్టపోకుండా నివారించవచ్చునని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఆపదమిత్రలకు విపత్తు నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతేడాది ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ మొదటి తారీఖు వరకు వచ్చిన వరదల కారణంగా ఖమ్మం నగరం ఆపదలో చిక్కుకుందని జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు అద్భుతంగా పనిచేయడంతో అతితక్కువ ప్రాణ నష్టంతో బయటపడి, 15 రోజుల వ్యవధిలోనే సాధారణ పరిస్థితులను పునరుద్ధరించగలిగామని తెలిపారు. మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో కురిసే వర్షం వివరాలను కూడా ప్రస్తుతం ట్రాక్ చేస్తున్నామని వరదల సమయంలో గ్రామం నుంచి జిల్లా వరకు వివిధ స్థాయిల్లో వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారం అందిస్తామన్నారు. రాబోయే బుధవారం మండల స్థాయిలో ఆపదమిత్రల పరిచయ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రమాదాల సమాచారం కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూము నెం. 1077కు అందిన వెంటనే కంట్రోల్ రూము నుంచి విపత్కర పరిస్థితులపై సంబంధిత ప్రాంతాలకు సమాచారం అందుతుందని, అక్కడ రెస్క్యూ బృందాలతో పాటు ఆపద మిత్ర శిక్షణ పొందిన వాలంటీర్లు వెళ్లి విపత్తు నిర్వహణలో విధులు నిర్వర్తిస్తారని కలెక్టర్ తెలిపారు. ఆపదమిత్ర శిక్షణ పొందిన వాలంటీర్లు ముందుగా వారి పరిధిలోని వల్నరబుల్ ప్రాంతాలు, శిథిలావస్థలో ఉన్న ఇండ్లు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వివిధ బలహీన వర్గాలు ఉన్న లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. ప్రమాదాల పట్ల ప్రజల్లో ఉన్న నిర్లక్ష్య వైఖరిని తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. గతంలో అధికారులు హెచ్చరించినప్పటికీ ఇండ్లు ఖాళీ చేయకుండా ఉండడం వల్ల కొంత మేర ఇబ్బందులు ఏర్పడ్డాయని రాబోయే రోజుల్లో ఇటువంటివి జరగకుండా చూడాలన్నారు. ఆపదమిత్రలు ప్రజలతో భాగస్వామ్యం కావాలన్నారు. విపత్తు వచ్చే ప్రాంతాల్లోని ఇండ్లకు జిప్ లాక్ బ్యాగులు ముందస్తుగానే పంపిణీ చేయాలని ముఖ్యమైన పత్రాలు, ఆభరణాలు వాటిలో పెట్టి ప్రజలు రెడీగా ఉండాలని ప్రభుత్వం నుంచి అలర్ట్ రాగానే ఖాళీ చేసేలా సిద్ధం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఆపద సమయంలో ఏర్పాటు చేయాల్సిన రిలీఫ్ సెంటర్‌ను ముందస్తుగానే గుర్తిస్తున్నామని వాటిలో అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టామన్నారు. ప్రమాదం వచ్చినప్పుడు సైనికులు ధైర్యంగా ముందుకు వచ్చి ప్రజలను కాపాడతారని అదేవిధంగా ధైర్యంగా ప్రజలను రక్షించేందుకు ముందుకు వచ్చిన ఆపద మిత్రలను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆపదమిత్రలకు అవసరమైన సేఫ్టీ జాకెట్, ఇతర సామాగ్రి అందుబాటులో పెడతామని తెలిపారు. విపత్తు సమయంలో ఇతరులను కాపాడే ప్రయత్నం ప్రణాళికాబద్ధంగా చేయాలని విపత్తు సమయంలో ప్రజల్లో గాబరా తగ్గించాలన్నారు. ఆపద మిత్రలు వారి మండల పరిధిలోని తహసీల్దార్, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శులు, విద్యుత్, ఇతర మండల అధికారుల ఫోన్ నెంబర్లు అందుబాటులో పెట్టుకోవాలని తెలిపారు. మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు హెడ్ క్వార్టర్స్‌లో ఉండేలా ఆదేశాలు జారీ చేశామని, నీటి వనరులు పెద్ద చెరువుల సమీపంలో ఉన్న గ్రామాల్లో ముందుగా బోట్‌లు, తెప్పలు అందుబాటులో పెట్టాలన్నారు. ట్రైనర్స్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో డిఆర్‌డిఓ ఆధ్వర్యంలో మూడు బ్యాచ్‌లలో 12 రోజుల పాటు 300 మంది వాలంటీర్లకు ఆపదమిత్ర శిక్షణ అందించామని, వీరికి ఇన్సూరెన్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. వాలంటీర్లకు అగ్ని మాపక శాఖ, సింగరేణి, నీటిపారుదల, వివిధ శాఖల క్రింద రిసోర్స్ పర్సన్స్‌తో శిక్షణ అందించామని తెలిపారు. వాలంటీర్లకు 10 రోజులు తరగతి గదుల్లో, రెండు రోజులు గ్రామాల్లో క్షేత్రస్థాయికి వెళ్లి ఎక్కడి నుంచి వరద వస్తుంది, ఏ ప్రాంతాలు ఎక్కువగా ప్రభావం చెందుతాయి. వృద్ధులు, పిల్లలు ఎక్కడ ఉన్నారు వంటి పలు అంశాలతో శిక్షణ అందించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆపదమిత్రలకు కలెక్టర్ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, సిపిఓ ఎ. శ్రీనివాస్, ట్రాన్స్‌కో ఎస్ఈ శ్రీనివాసాచారి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలి

**-విత్తన షాపులను తనిఖీ చేసిన అధికారులు**



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** విత్తన వ్యాపారులు నాణ్యమైన విత్తనాలను రైతులకు విక్రయించాలని అనుమతి లేని విత్తనాలను విక్రయించినచో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని మంచుకొండ, రఘునాథపాలెం గ్రామాల్లో టాస్క్‌ఫోర్స్ బృందం విత్తన షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కర్నాటి ఉమామహేశ్వరరెడ్డి, రఘునాథపాలెం ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు. వివిధ కంపెనీల విత్తనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ద్వారా లైసెన్స్ కలిగిన విత్తన షాపుల నందు మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత రశీదు తప్పని సరిగా తీసుకుని పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపర్చుకోవాలని వారు సూచించారు. రైతులు స్థానిక పరిస్థితులకు అనుకూలమైనటువంటి మంచి దిగుబడిని ఇచ్చే కంపెనీల విత్తనాలను ఎంచుకోవాలని వారు తెలిపారు. గ్రామాల్లో తిరుగుతూ అధిక దిగుబడి ఆశ చూపిస్తూ తక్కువ ధరకు బిల్లులు లేకుండా విత్తనాలు విక్రయించే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులకు సూచించారు. వారి వద్ద నుంచి విత్తనాలు కొనుగోలు చేయకూడదని అటువంటి వారు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు. నిషేధిత గడ్డి మందు తట్టుకుని పెరిగేటటువంటి పత్తి వంగడాలకు ప్రభుత్వ అనుమతి లేదని అటువంటి విత్తనాలు అమ్మినా, కొనడం జరిగినా నేరమని తెలిపారు. విత్తన వ్యాపారులు రైతులకు నాణ్యమైన విత్తనాలను అందజేయాలని, అనుమతి లేని విత్తనాలను విక్రయించినచో చట్టప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## మీనవోలు, పెద్దగోపారం సహకార సంఘాల్లో జీలుగులు పంపిణీ



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని మీనవోలు, పెద్దగోపారం సహకార సంఘాల్లో శుక్రవారం రైతులకు జీలుగులు పంపిణీని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, సొసైటీ అధ్యక్షులు కుడుముల మధుసూదన్‌రెడ్డి, శీలం అక్కిరెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా బండారు నర్సింహారావు మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తిని పెంచడంలో విత్తనం ఒక కీలకమైన వనరని, ఇతర వనరుల పనితీరు, సామర్థ్యం విత్తనాల నాణ్యతపై ఆధారపడి ఉంటుందని, అధిక దిగుబడి సాధించడంలో నాణ్యమైన విత్తనం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. రైతులు జీలుగులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీని వలన రసాయన ఎరువుల ఉపయోగం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, అనుమోలు వెంకటకృష్ణారావు, సొసైటీ ఉపాధ్యక్షులు షేక్.జానిబాషు, దేవరకొండ శ్రీను, పిల్లి బోస్, ముక్కర సంజీవరెడ్డి, బాబురావు, జమలయ్య, సహకార సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విత్తన దుకాణాల ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలంలోని తల్లంపాడులో గల విత్తన దుకాణాలను వ్యవసాయ, పోలీస్ శాఖల ధ్వర్యంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్టాక్ రిజిస్టర్లు, ఇన్ వాయిస్ వివరాలు, బిల్ బుక్స్, ప్రిన్సిపుల్స్ సర్టిఫికెట్‌లను పరిశీలించారు. అలాగే విత్తనాల విక్రయాలపై డీలర్లకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి సహాయ వ్యవసాయ సంచాలకులు బి. సరిత, ఏఓ ఉమానాగేశ్వరరావు, ఎస్ఐ వై. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ షాపుల్లో టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీలు



**ప్రజాపక్షం/ మధిర :** మధిర మండలంలోని ఫెర్టిలైజర్ షాపులను శుక్రవారం టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మధిర టౌన్ సిఐ రమేష్, మండల వ్యవసాయాధికారి కె.సాయిదీక్షిత్, రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి పాల్గొని దుకాణాదారుల లైసెన్సులు, విత్తనాల స్టాకును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రైతులు నాణ్యమైన విత్తనాల ఎంపికలో జాగ్రత్త వహించాలని, వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధికారిక డీలర్ల వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు సమయంలో బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలని, బిల్లుపై డీలర్, రైతు సంతకాలు ఉండాలని, బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపర్చుకోవాలని, అవసరమైనప్పుడు ఇది ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు. లైసెన్స్ లేని వ్యాపారుల వద్ద నుంచి విత్తనాలు కొనుగోలు చేయవద్దని, గ్రామాల్లో తిరుగుతూ విత్తనాలు విక్రయించినా, బిల్లులు ఇవ్వని వ్యాపారులను చూసినా వెంటనే వ్యవసాయాధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలు, రసాయన ఎరువులు మాత్రమే అమ్మాలని, నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు.

# డ్రగ్స్ వాడటం చట్టరీత్యా నేరం



**ప్రజాపక్షం/ మధిర :** యువత చదువుని నిర్లక్ష్యం చేస్తూ డ్రగ్స్‌కు ఆకర్షితులై వారి జీవితాలను నాశనం చేసుకుంటూ భావి భవిష్యత్‌ను కోల్పోతున్నారని, గంజాయి మాదక ద్రవ్యాల వాడటం, తయారు చేయటం, అమ్మటం చట్టరీత్యా నేరమని, జరిమానాలతో పాటు జైలు జీవితం అనుభవించాల్సి వస్తుందని మధిర సీనియర్ సివిల్ జడ్జి అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఎన్.ప్రశాంతి తెలిపారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్ర ప్రారంభం సందర్భంగా జమలాపురం వాసిరెడ్డి ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. సైకిల్ ప్రచారయాత్రను జడ్జి ప్రశాంతి జెండాను ఊపి ప్రారంభించారు. ముందుగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్‌రావు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ డ్రగ్స్‌కు అలవాటు పడిన కొంతమంది యువత పట్టుబడి చిన్న వయసులో కోర్టుకు వస్తున్నారని, ఒక్కసారి వారికి శిక్ష పడితే వారి జీవితాలు నాశనం చేసుకుంటూ ఎందుకు పనికి రాకుండా పోతున్నారని అన్నారు. డ్రగ్స్ తదితర వాటిని అరికట్టడం కోసం ఎన్నో చట్టాలు వస్తున్నా యువత చెడు దారిలో పయనిస్తూ చెడిపోతున్నారని అన్నారు. అదేవిధంగా బెట్టింగ్ యాప్‌లు, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు, బెట్టింగ్ యాప్‌లకు యువత బానిసలై పోతున్నారని, వారిని వాటి నుండి రక్షించడం కోసం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువ చైతన్య సైకిల్ యాత్ర ద్వారా జిల్లా వ్యాప్తంగా ప్రచారం చేయటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, జిల్లా కార్యదర్శి బషీరుద్దీన్, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, స్థానిక ఎస్సై రమేష్, మండల వైద్యాధికారి ప్రశాంత్, న్యాయవాదులు దిరిశాల జగన్మోహన్‌రావు, గంధం శ్రీనివాసరావు, బివికె చైర్మన్ శ్రీనివాసరావు, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక పాల ఉత్పత్తిపై ఇందిరా డైరీ లబ్ధిదారులకు అవగాహన



**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** మండలంలోని సిరిపురం, వంగవీడు గ్రామాల్లో జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇందిరా డైరీ లబ్ధిదారులతో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుగ్రాసాల ఆవశ్యకత, గేదెల ఎంపిక, అధిక పాల ఉత్పత్తికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పశు గ్రాసాల కొరత లేకుండా పెంపకం చేపట్టినట్లయితే ప్రభుత్వ పాల కేంద్రాలకు పాలు పంపిణీ చేయాలని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఉమాకుమారి, గ్రామదీపికలు, ఇందిరా డైరీ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రాజేందర్‌కు ఘనసన్మానం



ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ : శుక్రవారం కొత్తగూడెం ఏరియా జిఎం కార్యలయంలో కాన్ఫరెన్స్ హాల్ నందు ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన రాజేందర్ దంపతులను కొత్తగూడెం ఏరియా జిఎం షాలేం రాజు పుష్పగుచ్ఛాన్నిచ్చి శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ, రాజేందర్ కంపెనీ లో దాదాపు 32 సంవత్సరాల సుధీర్ఘ పదవీకాలం పూర్తి చేసుకొని మంచి నడవడికతో, అంకిత భావంతో పని చేసి ఈనెల 31. పదవీ విరమణ పొందుచున్నారని వారి శేష జీవితం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏజిఎం ఫైనాన్స్ కే.హన సుమలత, డిజిఎం పర్సనల శివ కేశవరావు, డిజిఎం ఐఈడి ఎన్. యోహన్, జిఎం ఆఫీసు ఏఐటియూసి ఫిట్ సెక్రెటరీ కే. సౌజన్య, ఐఎన్‌టియూసి ఫిట్ సెక్రెటరీ సిహెచ్. సాగర్, ఇంచార్జీ పర్చేస్ బి.మాధవ్, ఇంచార్జీ క్వాలిటి మాదన్ మోహన్, ఐటి మేనేజర్ కే. శేష శ్రీ, సీనియర్ పిఓ మజ్జి మురళీ, ఏరియా ఎస్టేట్ ఆఫీసర్ బి.తౌర్య, అధికారులు సుబ్రహ్మణ్యం, సిహెచ్.మౌనిక, శ్రీనివాస్ జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు యూనిఫామ్స్ పంపిణీ



ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ : సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్ పరిధిలో హాస్పటల్ ఏరియా సివిక్ కాంట్రాక్ట్ కార్మికులకు శుక్రవారం సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కేడబ్ల్యూ క్రిస్టఫర్ ల చేతుల మీదుగా యూనిఫాం దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అడిగిన వెంటనే నాణ్యమైన యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేసిన కాంట్రాక్టర్ వి ఎస్ సాయి ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులందరికి రక్షణతో కూడిన దుస్తులను, రక్షణ పరికరాలను ఎప్పటికప్పుడు అందించాలని కోరారు. వానలకు, ఎండలకు, చలికి, దుమ్ము,దులికి ,అనారోగ్యం పాలు కాకుండా రక్షణ చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ఉన్నదని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బి మల్సూర్ కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపాలిటీగా కల్లూరు ప్రభుత్వ ఆదేశాలు



ప్రజాపక్షం/కల్లూరుః కల్లూరు మున్సిపాలిటీగా ప్రభుత్వ ఆదేశాలతో శుక్రవారం నుంచి మున్సిపాలిటీ చట్ట ప్రకా రం పరిపాలన ప్రారంభమైనట్లు ము న్సిపాలిటీ కమిషనర్ ఏ. సంపత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం బాధ్యతలు చేపట్టి ఆయా గ్రామాలలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు, పట్టణ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ ప్రత్యేక అధికారితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోనే విద్య, వైద్య, ఆరోగ్యం, గృహ నిర్మాణం తదితర మౌలిక వసతుల కల్పనకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరించారు. మున్సిపాలిటీ పరిధిలో 26 వేల జనాభా తో 20 వార్డులు విభజన జరుగుతున్నట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో వాచ్యనాయక తండా, హనుమ తండా, లక్ష్మి తండా, పుల్లయ్య బంజర, కిష్టయ్య బంజర తూర్పు లోకారం, పడమర లోకారం, కప్పల బంధం, హనుమా తండ, జిడిపిపల్లి గ్రామాల పరిధిలో ఉన్న ప్రజలందరూ తమను నేరుగా కార్యాలయంలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## అండర్‌సాస్, రోడ్డు సౌకర్యం కల్పించాలని రైతుల ఆందోళన




ప్రజాపక్షం/ ఎర్రుపాలెం : గ్రీన్ ఫీల్డ్ హైవే పక్కన ఉన్న తమ వ్యవసాయ భూముల్లోకి వెళ్లేందుకు దారి సౌకర్యం కల్పించాలని మాజీ ఎంపిటిసి షేక్.మస్తాన్‌వలీ ఆధ్వర్యంలో ఎర్రుపాలెం రైతులు శుక్రవారం రహదారి పనులను అడ్డుకుని రాస్తారోకో నిర్వహించారు. రైతులు రోడ్డుపై బైఠాయించి హైవేకు వచ్చే లారీలను అడ్డుకోవడంతో హైవే సిబ్బంది వచ్చి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు నాగపూర్ టు అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం చేయడం వల్ల తమ వ్యవసాయ భూముల్లోకి వెళ్లేందుకు సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. రాస్తారోకో వద్దకు చేరుకున్న హైవే సీనియర్ ఇంజనీరింగ్ అధికారులు బత్తయ్య, నాగేశ్వరరావు రైతులతో మాట్లాడి ఈ విషయాన్ని ఎన్‌హెచ్ అధికారులకు తెలిపి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వటంతో రైతులు ఆందోళనను విరమించారు. ముందుగా స్థానిక తహశీల్దార్, జాయింట్ కలెక్టర్, కలెక్టర్‌ను కలసి తమకు సర్వీసు రోడ్డు కావాలని అర్జీ పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకట్రావు, ఎస్కే మోహిద్, మౌలాలి, సలీం, పుల్లారావు, కె.కృష్ణయ్య, ఏడుకొండలు, దానయ్య, రహీం, సుభాని, ఎన్.వెంకటేశ్వరరావు, నర్సింహారావు, భూషణం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడ పడితే అక్కడే పార్కింగ్..!

-ఇబ్బందులు పడుతున్న ప్రజలు
-పట్టించుకునేనాథుడెవరు...?







ప్రజాపక్షం/కరకగూడెంః వాహనదారులు తమ వాహనాన్ని నిలుపుదల చేయడానికి ప్రధాన రహదారికి అతి సమీపంలో గల ప్రదేశాన్ని ఉపయోగించుకుంటున్నారు. మేమింతే! మమ్మల్ని ప్రశ్నించేదెవరు..? ఆపేదెవరు...? అనే తరహాలో మండల కేంద్రమైన కరకగూడెంలో నిత్యం కనిపించే దృశ్యాలే..! ప్రధాన రహదారికి అతి సమీపంలోని ప్రదేశం వద్ద వాహనదారులు పార్కింగ్ చేస్తున్న వైనంపై, అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకతపై ప్రజా పక్షం అందిస్తున్న ప్రత్యేక కథనం.... కరకగూడెం మండలం అతి పెద్ద మండలం, అందులోనూ వందకు పైగా పల్లెలు ఉన్న ప్రాంతం. మండలంలోని ప్రజలందరూ ఖచ్చితంగా రావాల్సిన ప్రాంతమే మండల కేంద్రమైన కరకగూడెం ప్రాంతం. దీంతో పాటుగా సెంటర్ కూడా మూడు రహదారుల కూడలి ఉన్న ప్రదేశం. కరకగూడెంలోనే ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంక్‌లు, మీసేవ కేంద్రాలు, వ్యాపార వాణిజ్య సముదాయాలు ఉన్న ప్రాంతం. అలాగే సెంటర్లో బ్యాంక్, మీసేవ కేంద్రం, వాణిజ్య వ్యాపార కేంద్రానికి అనువుగా ఉన్న ప్రదేశం. కరకగూడెం గ్రామాలకు నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అందులోనూ మణుగూరు, తాడువాయి, గుండాల, రంగాపూర్ ప్రధాన రహదారి ఉన్న ప్రదేశాలు. ఈ ప్రాంతానికి వచ్చే వాహనదారులు ఎక్కడపడితే అక్కడ! ఎట్లా పడితే అట్లా! వాహన పార్కింగ్ చేస్తున్నారు. ఇందులోనూ ప్రధాన రహదారికి అతి సమీపంలో వాహన పార్కింగ్ చేయడం వలన ప్రమాదం పొంచి ఉందనే చెప్పాలి. ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించిన చెల్లించాల్సిన మూల్యం భారీగానే ఉంటుందని చెప్పవచ్చు. ఈ తరహా దృశ్యాలకు కేరాఫ్ అడ్డాగా ఉన్న కరకగూడెం ప్రాంతాలను పట్టించుకోవాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదనే చెప్పాలి కూడా. వాణిజ్య వ్యాపార కేంద్రాలకు అనువుగా ఉన్న ప్రదేశాలే. వాహనదారులు సొంత పనుల మీద వచ్చి దుకాణాల ముందర గల ప్రధాన రహదారి వద్ద అతి సమీపంలో గల ప్రదేశం వద్ద వాహనాలను పార్కింగ్ చేస్తుంటారు. ఈ క్రమంలో ప్రమాదం సంభవిస్తే దానికి బాధ్యత వహించేదెవరు!? ఆ నష్టాన్ని పూడ్చేదెవరు!? అనే అంశాలు ఎవరికి పట్టవనే చెప్పాలి. అనుకోకుండా ప్రమాదం సంభవించాక తీసుకునే జాగ్రత్తలు కన్నా ముందుగానే పాటించాల్సిన పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకుంటే మేలే జరుగుతుందని చెప్పవచ్చు. అసలు వాహనదారులకు అవగాహన కల్పించే వారెక్కడ!? రోడ్డు భద్రతా నియమాలు అతిక్రమించి పార్కింగ్ చేస్తున్న వారిపై జరిమానా విధించే వారేరి!? పర్యవేక్షించే అధికారులు ఏరి? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని చెప్పకనే చెప్పవచ్చు. ఏది ఏమైనా ప్రధాన రహదారికి అతి సమీపంలో వాహనాలు పార్కింగ్ చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని పలువురు అధికారులను కోరుతున్నారు..

## గిరిజన యువతికి ప్రాణం పోసిన వైద్యులు

- వైద్యులకు అభినందనల వెల్లువ



ప్రజాపక్షం/భద్రాచలం : రెండు నెలల పాటు శ్రమించి వెంటలేటర్ పై ఉన్న గిరిజన మహిళలకు ఎట్టకేలకు ప్రభుత్వవైద్యులు ప్రాణం పోశారు. ఈ మేరకు ఆస్పత్రి సిబ్బందిని ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పిఓ రాహుల్, డిసిహెచ్ఎస్ రవిబాబు అభినందించారు. వివరాల ప్రకారం, చర్ల మండల పరిధిలోని లక్ష్మీ కాలనీకి చెందిన 22 ఏళ్ల మండక శిరీష అనే గిరిజన మహిళ మోనోక్రోటోఫోస్ అనే పురుగుమందును రెండు నెలల క్రితం ఏప్రిల్ 1వ తేదిన సేవించింది. దీంతో కుటుంబీకులు చర్లలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు వద్దకు తీసుకెళ్లారు. అక్కడ ప్రాథమిక చికిత్సలు అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం భద్రాచం ఏరియా ఆస్పత్రికి తరలించారు. విషపూరితమైన పరుగుమందు అప్పటికే ఊపిరితిత్తులపై కొంత ప్రభావం చూపడంతో కొనఊపిరితో ఉన్న ఆమెను వైద్యులు డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది రెండు నెలల పాటు వైద్య పరీక్షలు అందించి ప్రాణాన్నినిలబెట్టారు. మహిళ పూర్తిగా కోలుకోవడంతో ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ చేసేక్రమంలో భద్రాచలం ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావు ఆస్పత్రిని సందర్శించి చికిత్సలు అందించిన డా.జగదీష్‌తో పాటు మిగతా వైద్య సిబ్బందిని అభినందించి ఆస్పత్రిలో అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను డా. ముదిగొండ రామకృష్ణను ప్రశంసించారు. రెండు మాసాలపాటు శ్రమించి వెంటిలేటర్‌పై ఉన్న మహిళకు ప్రాణంపోయడం వైద్యులు అంకితభావానికి నిదర్శనమని, అంతే కాకుండా ముందుగా ప్రథమ చికిత్సలు అందించిన చర్ల వైద్య సిబ్బందిని కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పిఓ రాహుల్, జిల్లా ఆస్పత్రుల ప్రధాన పర్యవేక్షకుడు డా.రవి అభినందించారు. ఇదే స్ఫూర్తితో రోగుల పట్ల అంకిత భావంతో సేవలదించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కుటుంబ సభ్యులు ఆనందభాష్పాలతో వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపారు. ఈమేరకు రోగి శిరీష తండ్రి రమేష్ మాట్లాడుతూ నా బిడ్డకు మరో జన్మను అందించారని చేతులెత్తి మొక్కారు.

## కాచనపల్లి అమరవీరులను స్మరించుకుందాం




ప్రజాపక్షం/జూలూరుపాడు: కాచనపల్లి అమరవీరులను గుండెల నిండా స్మరించుకుందామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోతు కృష్ణ అన్నారు. శుక్రవారం మండల కమిటీ ఆధ్వర్యంలో కాచనపల్లి అమరవీరులను స్మరించుకుంటూ పార్టీ దిమ్మెపై జెండా ఆవిష్కరించి, ఘనంగా నివాళులర్పించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జూలూరుపాడు మండల కార్యదర్శి భానోతు ధర్మ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇల్లందు విప్లవ ప్రజా ఉద్యమ నిర్మాణంలో ఎందరో అమరవీరుల త్యాగాల పునాది రాళ్లె ఉన్నాయని, వారిలో పాపకోలు నివాసి అయిన తొగర కాంతమ్మ నారాయణల కూతురు కామ్రేడ్ తోగర చంద్రకళ, కామ్రేడ్ మండారాజుల కృష్ణయ్యలకు జోహార్లు అర్పించి, నివాళులర్పించారు. అజ్ఞాత దళ కమాండర్‌గా కోటన్న రైతుకూలి సంఘం నాయకుడిగా నంబూరు సీతారామారా, రైతు సంఘం నాయకుడుగా మహిళా సంఘ నాయకురాలిగా సుశీన, ప్రజాప్రతితులుగా చింత లక్ష్మి , నోముల పరశురాములు ఈ ఐదుగురు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాభిమానాన్ని చూరగొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులె ఎదలాపురం గోపాలరావు, ఏఐయుకేఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు తోటకూరి నరేష్, లింగాల వీరభద్రం, గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి బానోతు ధనమంతరావు, పార్టీ మండల నాయకులు పైథా వెంకటేశ్వర్లు, రాయల సిద్ధు, పారుపల్లి బాబురావు, జి కృష్ణ, బాలకోటి లక్ష్మణ, బాలు, కే పద్మ, తాటి నరసింహారావు, తెల్లం కృష్ణయ్య, వీరప్పరాజు, కల్తీ శేఖర్, నాగేశ్వరరావు, భానోతు వీరు, ఎట్టి కృష్ణార్జున్‌రావు, దసరత్తు లచ్చిరాం, నాగేశ్వరరావు, సిపిఐ, సిపిఎం మండల నాయకులు ఊడల వెంకటేశ్వర్లు, యాస రోశయ్యలు పాల్గొన్నారు.

# ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

-రెండు కోట్ల 70లక్షలతో ఆధునాతన భవనం
-ఆరు నెలలలో నిర్మాణం పూర్తి చేయాలి
-ఎంఎల్ఏ పాయం





ప్రజాపక్షం/బూర్గంపాడు: ప్రజల సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని అందుకు విస్తృతంగా వైద్య సేవలను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పినపాక ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు సుమారు 2.70కోట్ల అంచనా వ్యయంతో అత్యాధునిక హంగులతో నూతనం నిర్మించబోతున్న సిహెచ్‌సికి ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ నిర్మాణ పనులు ప్రారంభించి ఆరు నెలల్లో పూర్తి చేసి ప్రారంభం చేసుకోవాలని, అందుకు సంబంధించిన అధికారులు నిర్మాణ పనుల విషయంలో నాణ్యత లోపించకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పనులు వేగవంతం చేయాలన్నారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రికి ఎంత గొప్ప చరిత్ర ఉందో అలాంటి చరిత్ర ఉన్న ఆసుపత్రికి తిరిగి పూర్వ వైభవం వచ్చే విధంగా వైద్యులు నడుచుకోవాలని సూచించారు. సమయపాలన లేకుండా రాత్రి వేళలో వైద్యం విషయంలో అలసత్వంవ హించిన సహించేది లేదన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వైద్య సేవలను పెంచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం డాక్టర్ల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వైద్య సేవల కోసం అవసరమైన కొన్ని మౌళిక వసతులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత హాస్పిటల్ సూపర్డెంట్ నుండి దరఖాస్తు రూపంలో మౌళిక వసతులకు సంబంధించిన వివరాలను త్వరితగతిన తెలిపాలన్నారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిని దేవాలయంగా భావించి ప్రతి ఒక్కరూ వైద్య సేవలు అందించాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తనకు నేరుగా సమాచారం అందించాలని వైద్యశాల విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని తెలిపారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు సిబ్బంది ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లును ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. కొందరు స్థానికులు ఎంఎల్‌ఏ పాయం దృష్టికి గోదావరి లోతట్టు ప్రాంత ప్రజలు మెట్ట ప్రాంతంలో స్థలం ఇచ్చి ఇల్లు నిర్మాణం చేపడతారా అని అడిగిన ప్రశ్నకు ఆయన జవాబుగా గోదావరి ముంపుకు గురయ్యే ప్రాంతాల ప్రజలకు మెట్ట ప్రాంతాల్లో స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టియ్యటానికి తాను ముందుకు ఉంటానని తెలిపారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో కొంత ప్రాంతం గోదావరి ముంపునకు గురవుతుందని, ముంపుకు ముందుగా ఎక్కువ శాతం గురి అయ్యే బూర్గంపాడు మండలం తర్వాత అశ్వాపురం, మణుగూరు, పినపాక మండలాలు ఉన్నాయన్నారు. ముంపుకు గురై మండలాలకు సంబంధించి అధికారులతో రివ్యూ మీటింగ్ ద్వారా ఉన్నతాధికారుల సమావేశం నిర్వహించి అవసరం మేరకు ఎవరైతే మెట్ట ప్రాంతాలకు తరలి వస్తారో వారి వివరాలు సేకరించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించడానికి ప్రభుత్వం తరపున తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అనంతరం ప్రభుత్వం అందించే పథకాలకు అర్హత కలిగి పేదవాడికి ఎలాంటి లంచాలు లేకుండా అందుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ శిరీష, మండల అభివృద్ధి అధికారి జములారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి ఆర్ శంకర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ ముక్కంటేశ్వరరావు, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, మాజీ సొసైటీ ఛైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పీసీసీ కార్యవర్గ సభ్యులు తాళ్లూరి చక్రవర్తి, మాజీ ఉపసర్పంచులు శనగ సాయిప్రత్యూష, కైపు లక్ష్మీ నారాయణరెడ్డి పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బూర్గంపాడు టౌన్ అధ్యక్షులు మందా నాగరాజు, నాయకులు బెల్లంకొండ వాసుదేవరావు, జీ ప్రవీణ్‌కుమార్, భజన సతీష్‌కుమార్, భజన ప్రసాద్‌కుమార్, కైపు శ్రీనివాస్‌రెడ్డి, ఇంగువ రమేష్, చల్ల వెంకట్‌నారాయణ, బెల్లంకొండ రామారావు, సుధాకర్‌రెడ్డి, కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, దాసరి సాంబ, చిప్పారాజు, సుధాకర్‌రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నిమ్మల హరీష్ యాదవ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, యువజన నాయకులు, సోషల్ మీడియా కోఆర్టినేటర్లు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా యువ వికాసం అమలు చేయాలి



ప్రజాపక్షం/కారేపల్లి: తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలు, నిరుద్యోగులకై అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, రాజీవ్ యువ వికాసం పథకానికి ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ దిశా కమిటీ మెంబర్ లకావత్ లక్ష్మణ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు కేవలం ప్రజలను మభ్య పెట్టె విధంగా ఉన్నాయని ఏద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం స్థలం కేవలం అర గుంటకే పరిమితం చేయడంతో ఇందిరమ్మ లబ్దిదారులకు నిరాశే మిగిలే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం నిబంధనలు అతిక్రమిస్తే బిల్లులు చెల్లించకపోవడం దురదృష్టకరమన్నారు. నిరుద్యోగ యువతి, యువకుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలులో కూడా క్లారిటీ లేదని, ఓ వైపు సిబిల్ స్కోర్‌కు సంబంధం లేదంటూనే మరో వైపు సిబిల్ స్కోర్ ఉన్నవారినే అర్హులుగా ఎంపిక చేశారన్నారు. ఇంటర్వ్యూల పేరుతో ప్రభుత్వం కాలయాపనా చేస్తూ యువతను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. పథకం అమలు కూడా దశల వారీగా ఉంటుందనే ప్రచారం నడుస్తున్న తరుణంలో స్పష్టమైన విధి విధానాలు ప్రకటించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రకటించిన రుణ పరిమితికీ తగ్గట్టుగా సబ్సిడీ రుణాలు అందించాలని డిమాండ్ చేశారు.

## కర్రెగుట్టలపై మోహరించిన పోలీస్ బలగాలను వెనక్కు రప్పించాలి

- అరుణోదయ చైర్మన్ విమలక్క






ప్రజాపక్షం/గుండాల : మావోయిస్టులు అడవుల్లో లేకుండా చేసేందుకు కేంద్రప్రభుత్వం కర్రెగుట్టలపై మోహరించిన బలగాలను వెనక్కు రప్పించాలని ఆరుణోదయ చైర్మన్ విమలక్క అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏఐకేఎంఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా విచ్చేసిన ఆమె మాట్లాడారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం తహశీల్దార్ వినతి పత్రాన్ని అందించి నిరసన నృత్యాలు చేశారు. మధ్యభారతంలో ఆదివాసీలపై కేంద్రప్రభుత్వం దాడులను, హత్యాకాండను తక్షణమే నిలుపుదల చేయాలని, అడవులను, నిక్షిప్తమై ఉన్న ఖనిజసంపదను బడా కార్పోరేట్లకు కట్టబెట్టడాన్ని వెనక్కు తీసుకోవాలని విమలక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆదివాసీలపై జరుగుతున్న హత్యాకాండలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జీచే న్యాయ విచారణ జరిపిన దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. కేంద్రప్రభుత్వం సీజ్ ఫైర్ ప్రకటించి మావోయిస్టులతో శాంతిచర్చల జరపాలని కోరారు. సిపిఐ మావోయిస్టు పార్టీ కేంద్రప్రధాన కార్యదర్శి నంబాళ్ల కేశవరావు బూటకపు ఎన్‌కౌంటర్‌ను ఆమె ఖండిచారు. 2026 మార్చి 31 నాటికి మావోయిస్టులను తుదముట్టిస్తామని కేంద్రహోం మంత్రి అమీత్‌షా రాజ్యాంగ విరుద్ధమైన వ్యాఖ్యలు చేశారని, మావోయిస్టులు స్వచ్ఛందంగా కాల్పుల విరమణ ప్రకటించినప్పటికీ స్వాగతించకుండా వేలాది సైనిక బలగాలను అడవుల్లో మోహరించి మావోయిస్టులతో పాటు ఆదివాసీ అమాయకులను డజన్ల సంఖ్యలో కాల్చి చంపుతూ ఎన్‌కౌంటర్ కట్టుకథలు అల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు తక్షణమే తమ వైఖరిని మార్చుకోవాలని లేకుంటే దేశంలోని ప్రజా స్వామిక, మేధావి, విద్యార్థి, ఉద్యోగుల నిరసన సెగలు ఈ కేంద్ర ప్రభుత్వం ఎదుర్కోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు ప్రసాద్, ఉక్లా నాయక్, పటోళ్ల నాగిరెడ్డి, వెలుతురు సదానందం, పొడెం వెంకటేశ్వర్లు, ఎట్టి ప్రశాంత్, కందగట్ల సురేందర్, సోమన్న, ఆరెల్లి కృష్ణ, వాగబోయిన చంద్రయ్య, బొమ్మెర్ల రాంబాబు, మోకాళ్ల సమ్మయ్య, యుగేంధర్, యాదగిరి, ముక్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

## మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పిద్దాం



ప్రజాపక్షం/మణుగూరుః తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతా మణుగూరు మండలంలోని సాంబాయి గూడెం, రామానుజవరం, కొండాయిగూడెం, తిర్లాపురం, దమ్మక్క పేట, మణుగూరు సురక్షా బస్టాండ్, ఫ్లవర్ మార్కెట్, అంబెద్కర్ సెంటర్, సమితి సింగారం, తొగ్గూడెం తదితర ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ బడుల విశిష్ట త గురించి ఏఏపిసి కమిటీ ద్వారా కల్పిస్తున్న సౌకర్యాలను ఇంగ్లీష్ మీడియం, కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఏఐ ద్వారా విద్యా భోధన నిర్వహిస్తున్న తీరును వివరించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు, ఆటస్థలము కూడా ఉంటాయని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మత్తుకు కొత్త మార్గాలు వెతుకుతున్న యువత



ప్రజాపక్షం మణుగూరుః పట్టణ పరిధిలోని చాపల మార్కెట్ కాళీమాత ఏరియా భగత్ సింగ్ నగర్ ప్రాంత యువత గంజాయికి బానిసలై మత్తులో తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటూ కుటుంబానికి సమాజానికి చీడ పురుగుల్లా మిగులుతున్నారు. మత్తు కోసం ఉపయోగించే గంజాయి కాస్త ఖరీదు అవటంతో చౌకగా వచ్చే మత్తు కోసం నూతన మార్గాలను అన్వేషిస్తున్నారు యువత. గతంలో నిద్ర కోసం వాడే టాబ్లెట్లు రెండు రకాలు కలిపి మత్తు కోసం ఉపయోగించేవారు. అదే విధంగా కొంతమంది మత్తు ఇంజక్షన్ వేసుకొని మత్తులో తూలుతూ ఉండేవారు. కానీ నేడు అతి చౌకగా అందరికీ దొరికే విధంగా ఒక గమ్ము పేస్టు వాసన పిలిస్తే గమ్మత్తుగా మత్తులో తేలాడుతున్నారు. ఆ పేస్టును ఒక కవర్లో పెట్టుకొని సైకిల్ తొక్కుతూ బండ్లు నడుపుకుంటూ దాని వాసన పీలుస్తూ మత్తులో లీనమైపోతున్నారు. సైకిల్ ట్యూబ్ లకు పంచర్ల వేసే పేస్టును మత్తు కోసం ఉపయోగిస్తూ మత్తును పొందుతున్నారు. ఈ పేస్టు వాసన చూడటం వలన శరీరంలో జీర్ణ ప్రక్రియ శ్వాసకోశ కణాలు సర్వనాశమై యువత అతి తక్కువ వయసులోనే ముసలితనం లక్షణాలు వస్తాయని నిపుణులు చెబుతున్నా యువత మాత్రం చౌకగా దొరికే ఈ మత్తుతో తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు పిల్లల పై శ్రద్ధ ఉంచి పిల్లల అలవాట్లు తెలుసుకొని ఎవరైనా మత్తుకు బానిసలు అయితే వారిని భయానకాకుండా నయాన మార్చుకోవాలి.

## టాలెంట్ విద్యార్థులకు ప్రశంసా పత్రములు



ప్రజాపక్షం/సత్తుపల్లిః పట్టణంలోని టాలెంట్ స్కూల్ విద్యార్థులకు రిలయన్స్ ట్రెండ్స్ షాపింగ్ మాల్ వారి ఆధ్వర్యంలో ప్రసంసా పత్రాలు, బంగారు పథకాలు అందజేశారు. పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి సత్తుపల్లి డివిజన్ ఫస్ట్ ర్యాంక్ తో పాటు 550 పైగా మార్కుల సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మెరిట్ ప్రశంసా పత్రములు, గోల్డ్ మెడల్స్ అందించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పథకాలు, ప్రసంసా పత్రాలు అందుకున్న వారిలో చక్రపు సహస్ర, జలధాని తన్మయి శ్రీజ, వంట్ల సాయి తేజస్విని, షేక్ పర్వీన్, గరిగంటి ధనుష్ కుమార్, హేమ శ్రీ, ఆశ్రిత, సమీరా, లక్ష్మి దుర్గ, పూజ అమృత, గీతంజలి తదితర విద్యార్థులున్నారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ట్రెండ్స్ మేనేజర్ కిరణ్ కుమార్, డిపార్ట్మెంట్ మేనేజర్ పాషా, టాలెంట్ స్కూల్ యాజమాన్యం, టీచర్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ట్రెండ్స్ మేనేజ్మెంట్ తదితరులు పాల్గొన్నారు.

## బాల పుల్లయ్య నివాసంలో టీజీఐడిసి చైర్మన్ మువ్వా



ప్రజాపక్షం/సత్తుపల్లిః కాకర్లపల్లి రోడ్‌లో నివాసముంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పొంగులేటి, మువ్వాల అనుచరుడు బాల పుల్లయ్య ఆహ్వానం మేరకు టీజీఐడిసి చైర్మన్ మువ్వా విజయ బాబు ఆయన నివాసానికి వెళ్ళారు. మువ్వాను బాల పుల్లయ్య సాధరంగా ఆహ్వానించి తేనీటి విందును అందజేశారు. ఈ సందర్భంగా త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలపై చర్చ జరిగినట్లు సమాచారం. గత కొన్ని రోజులుగా బాల పుల్లయ్య పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డులో పొంగులేటి, మువ్వాల ఫ్లెక్సీలతో సందండి చేస్తుండటం. బాల పుల్లయ్య నివాసానికి మువ్వా రావటం పట్టణంలో తీవ్ర చర్చకు దారితీస్తుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మానస నాని, మట్టా ప్రసాద్, దొడ్డా కిషోర్, దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు), పిడుగు సత్యనారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టం పరిరక్షణకై ఉద్యమం

**-కలెక్టరేట్ వద్ద వ్యకాస ఆధ్వర్యంలో ఆందోళన**




**ప్రజాపక్షం/ఖమ్మం :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించడానికి ఉద్యమం చేపట్టక తప్పదని సిపిఎం నాయకులు నున్నా నాగేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వరరావు లు తెలిపారు. రైతు కూలీలకు రూ. 12వేలు తక్షణం ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఆందోళనకారులను ఉద్దేశించి పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కేటాయింపులను క్రమేపి తగ్గిస్తుందని ఈ ఏడాది కేవలం రూ. 69వేల కోట్లు కేటాయించడం వల్ల పని దినాలు తగ్గిపోయి వ్యవసాయ కూలీలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కూలీలకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించడంతో పాటు వ్యవసాయ కూలీలకు సమగ్రంగా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి యేటా 200 పని దినాలను కల్పించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్పోరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయలను మాఫీ చేస్తున్న ప్రభుత్వం వ్యవసాయ, గ్రామీణ కూలీల పట్ల మాత్రం వివక్ష ప్రదర్శిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఏడాదికి రూ. 12వేలు పేదల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, నాయకులు యర్రా శ్రీనివాసరావు, కృష్ణ, వత్సవాయి జానకిరాములు, నాగేశ్వరరావు, సంగయ్య, నంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నుంచి తల్లిని గెంటేసిన కొడుకులు

**-పోలీసులకు, ఆర్డీవోకు ఫిర్యాదు**





**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు శివారు రావికంపాడు గ్రామానికి చెందిన తేనె నాగమ్మ అనే ఒంటరి మహిళ భర్త లక్ష్మయ్య గత ఐదు సంవత్సరాలు క్రితం మరణంతో ఒంటరిగా జీవిస్తూ ఉంది. ఆమెకి ఆరుగురు సంతానం అందులో ఇద్దరు కొడుకులు తేనె జగన్నాథం, తేనె వెంకటేశ్వరరావులు తల్లిని ఇంటి నుంచి గెంటి వేసి బయట గత మూడు రోజులుగా ఇబ్బందులు పెట్టడంతో తల్లి పోలీస్ స్టేషన్ ను సంప్రదించగా ఎస్సై హరిత ఆర్డిఓ రాజేంద్ర కు ఈ కేసును అప్పజెప్పారు. ఆర్డిఓ ఈ విషయమై ఆర్డీవో కోర్టులో విచారించగా మంగళవారానికి తదుపరి విచారణ వేసినట్లు ఆర్డీవో రాజేంద్ర తెలిపారు. తల్లి గత మూడు రోజుల నుంచి నాగమ్మ ఆరుబయట నే ఉంటూ నానా ఇబ్బందులు పడుతూ ఉంది. గూడు, కూడు లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో ఆమె నానా తంటాలు పడుతోంది. ఆర్డిఓ కు న్యాయం చేయాలని మొరపెట్టుకుంది.

# రజతోత్సవ సభను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/ఖమ్మం :** తెలంగాణ కోసం తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ సభను జయప్రదం చేయాలని టియుడబ్ల్యూజె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సాధించుకున్న జర్నలిస్టు సంఘంగా టిజెఎఫ్ ఈనెల 31న శనివారం రజతోత్సవం జరుపుకుంటుందని హైదరాబాద్‌లో శనివారం జరిగే టిజెఎఫ్ రజతోత్సవ వేడుకలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆదినారాయణ, చిర్రా రవి లు మాట్లాడుతూ మరణించిన ప్రతి జర్నలిస్టు కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం, పింఛన్, పిల్లల చదువులకు ఆర్థిక సాయం తదితర విషయాల కోసం టిజెఎఫ్ కృషి చేసి సఫలీకృతమైందన్నారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ నుండి బైపాస్‌రోడ్డు, జెడ్పిసెంటర్ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. శనివారం ఉదయం ఆరు గంటలకు ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్ నుండి బస్సులు




బయలుదేరుతాయని సకాలంలో హాజరు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిజెఎఫ్ నాయకులు వెన్నబోయిన సాంబశివరావు, ప్రశాంత రెడ్డి, విజేత, ఎం. వెంకటరమణ, ఉపేందర్, కోటేశ్వరరావు, నరేందర్, చక్రవర్తి, శ్రీధర్, శర్మ, తిరుపతిరావు, జగదీష్, రాంబాబు, గోపి, జీవన్‌రెడ్డి, పానకాలరావు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/ బోనకల్ :** ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మధిర ఎడిఎ స్వర్ణ విజయచంద్ర, మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్‌కుమార్, బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని విత్తన దుకాణాలను టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తన దుకాణదారుల లైసెన్సులు, విత్తనాల స్టాక్ రిజిష్టార్‌ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, విత్తనాలు కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లును తీసుకోవాలన్నారు. స్థానిక పరిస్థితులకు అనుకూలమైన మంచి దిగుబడి ఇచ్చే మార్కెట్‌లో పేరు పొందిన కంపెనీల విత్తనాలు మాత్రమే ఎంచుకోవాలని సూచించారు. లైసెన్స్ లేని వ్యాపారుల వద్ద నుంచి విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయవద్దని, గ్రామాల్లో తిరుగుతూ విత్తనాలు విక్రయిస్తే వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మితే ఎంతటి వారిపైనైనా చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు.

# అస్తవ్యస్థంగా ఇంటర్‌నెట్ కేబుల్ వైర్లు

**-విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసాచారి**




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** విద్యుత్ స్తంభాలపై ఇంటర్‌నెట్, కేబుల్ టివి వైర్లు అస్తవ్యస్థంగా ఉంటున్నాయని ఖమ్మం సర్కిల్ విద్యుత్ శాఖ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి తెలిపారు. శుక్రవారం కేబుల్ టివి ఆపరేటర్లు, ఇంటర్‌నెట్ వ్యాపారస్తులతో ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసాచారి మాట్లాడుతూ కేబుల్ టివి వైర్లు, వివిధ కంపెనీల ఇంటర్‌నెట్ వైర్లు విద్యుత్ స్తంభాలపై అస్తవ్యస్థంగా తగిలిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ వైర్ల వల్ల విద్యుత్ రిపేర్ సిబ్బందికి ఇబ్బందులు కలుగుతున్నాయని, కొన్ని సందర్భాల్లో స్తంభాలు ఎక్కేందుకు కూడా వీలు పడడం లేదన్నారు. కొన్ని చోట్ల వైర్లు కిందకు వ్రేలాడుతుండడం వల్ల సాధారణ పౌరులు కూడా ప్రమాదానికి గురవుతున్నారన్నారు. ఒక్కోసారి కేబుల్ వైర్లు కరెంటు వైర్లకు తగిలి విద్యుత్ ప్రసరించి ఇండ్లలోని వినియోగదారులు కూడా ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన తెలిపారు. విద్యుత్



స్తంభాలు కేవలం విద్యుత్ సరఫరాకు మాత్రమే నిర్దేశించినవని కేబుల్ టివి లేదా ఇంటర్ నెట్ ఆపరేటర్లు కొత్తగా ప్రత్యేకించి స్తంభాలు ఏర్పాటు చేసుకుని వైర్లు లాగించుకోవాలని తెలిపారు. రిలయన్స్ సంస్థ ఈవిధానాన్ని పాటిస్తుందన్నారు. వివిధ కారణాలతో అనేక కేబుల్ టివి, ఇంటర్‌నెట్ వ్యాపారులు విద్యుత్ స్తంభాలను ఎంచుకుని వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాయని ఆయన తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో విద్యుత్ శాఖకు సంబంధించి ఆపరేటర్లకు నెలకు పోల్‌కు రూ. 20ల చొప్పున పెనాల్టీ విధిస్తుందన్నారు. ఆపరేటర్లు వైర్లను ఒక క్రమ పద్ధతిలో కట్టాలని, విద్యుత్ వైర్లకు దూరం పాటించి ప్రమాదరహితంగా ఉంచుకోవాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో కరెంటు లైన్‌మెన్, సంబంధిత కేబుల్ ఆపరేటర్లు జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేయాలని నిర్ణయించడం జరిగింది. విద్యుత్ శాఖతో కేబుల్, ఇంటర్‌నెట్ వ్యాపారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఈ నంబూరి రామారావు, ఏడిఈలు సిహెచ్ నాగార్జున, యాదగిరి, ఏఈలు, కేబుల్ ఆపరేటర్స్ జిల్లా అధ్యక్షులు కె. సంజీవరావు, వివిధ సర్వీస్ ప్రొవైడర్లు వెంకన్న, సందీప్‌రెడ్డి, వీరస్వామి, రామకృష్ణారెడ్డి, శ్రీధర్, శ్రీనాథ్, రాఘవ పాల్గొన్నారు.

# అశాస్త్రీయ సర్దుబాటు ఉత్తర్వులను సవరించాలి



**ప్రజాపక్షం/ బోనకల్ :** ప్రభుత్వం రాబోయే విద్యా సంవత్సరానికి ఉపాధ్యాయులను సర్దుబాటు చేసేందుకు విడుదల చేసిన ఉత్తర్వులు అశాస్త్రీయంగా ఉన్నాయని, వీటిని ఉపసంహరించి సవరణ ఉత్తర్వులు జారీ చేసి సర్దుబాటు ప్రక్రియను చేపట్టాలని టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ, జిల్లా నాయకులు సద్దా బాబు డిమాండ్ చేశారు. బోనకల్ మండల కేంద్రంలోని కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలను ఈ సర్దుబాటు ప్రక్రియ తీవ్రంగా దెబ్బతిస్తుందని, టీచర్లు లేక పిల్లల్లో విద్యా ప్రమాణాలు పడిపోతాయని తెలిపారు. రేషనలైజేషన్ నిబంధనల జివో 25ను సవరించాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి.గోపాలరావు, ఉపాధ్యక్షురాలు బి.సౌభాగ్యలక్ష్మి , పి.నర్సింహారావు, కోశాధికారి జల్లా కోటయ్య, కె.సురేష్, ఎన్.వెంకటేశ్వర్లు, ఉయ్యాల రామారావు. కె.నిర్మ, అల్వాల నాగేందర్, సింహ, గంగాభావని పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ



**ప్రజాపక్షం/పెనుబల్లి:** వియం బంజర్ గ్రామపంచాయతీ కార్యాలయం నందు ప్రభుత్వం మంజూరు చేసిన 29 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పట్టాలను శుక్రవారం ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, తుమ్మల నాగేశ్వరరావుకి, మల్లు భట్టి విక్రమార్కకు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌కి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్‌కి కృతజ్ఞతలు తెలిపారు. మేము గత పది సంవత్సరాల నుండి ఇంటి కోసం ఎదురు చూసిన కలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల రూపంలో నెరవేర్చిందని ఈ సందర్భంగా లబ్ధిదారులు వాపోయారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతోట్టి కాంతయ్య, వంగా నిరంజన్ గౌడ్, భూక్య కమల, గోగినేని రమేష్, భూక్య ప్రసాద్, వంగ విజయకుమారీ, భూక్య పుల్లయ్య, వంగ వెంకటేశ్వరరావు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ శిరీష తో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఏసిబి అధికారికి క్యాష్ రివార్డు

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఉమ్మడి ఖమ్మంజిల్లాలో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నా అవినీతి నిరోధక శాఖ డిఎస్‌పి రమేష్‌కు క్యాష్ రివార్డు దక్కింది. గత కొంత కాలంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు అవినీతి నిరోధక శాఖ వ్యవహరిస్తున్న తీరుకు భయపడి పోతున్నారు. ఎక్కడ ఎవరు ఫిర్యాదు చేసినా తక్షణమే స్పందిస్తూ అవినీతి అధికారులను అదుపులోకి తీసుకుంటున్న రమేష్‌కు ఆ శాఖ డిజి విజయ్‌కుమార్ క్యాష్ రివార్డు అందించి అభినందించారు.



# జోరుగా నకిలీ పత్తి విత్తనాలు..!

- ఆంధ్రాలో తయారీ..తెలంగాణలో అమ్మకాలు
- తొమ్మిది మంది అరెస్ట్
- 14 లక్షల విలువ చేసే 560 కేజీల విత్తనాలు సీజ్
- సిపి సునిల్‌దత్ వివరాలు వెల్లడి







**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు జిల్లాల్లో నకిలీ పత్తివిత్తనాల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం చంద్రుగూడెం గ్రామం క్రేంద్రంగా తయారవుతున్న ఈ నకిలీ పత్తి విత్తనాలను సరిహద్దు ప్రాంతమైన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏజెంట్లను నియమించి విక్రయాలు సాగిస్తున్నారు. పక్కా సమాచారంతో పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు శుక్రవారం సంయుక్తంగా తయారీ కేంద్రంతో పాటు ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండలంలోని పలు దుకాణాలపై దాడులు చేసి 14 లక్షల విలువ చేసే 560 కేజీల విత్తనాలు సీజ్ చేసి తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించి పోలీసు కమిషనర్ సునిల్‌దత్ విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొంత మంది దళారులు ముఠాగా ఏర్పాడి తక్కువ ధరకు అధిక దిగుబడులు ఇచ్చే వంగడాలు ఇస్తామని మోసపూరిత మాటలతో రైతులను నమ్మించి నకిలీ విత్తనాలను అంటగట్టి వారిని దోచుకుంటున్నారన్నారు. అటువంటి వారిని నమ్మవద్దని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇప్పటికే గ్రామాల్లో నికిలీ విత్తనాలను కట్టడి చేసేందుకు టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి నిఘా ఉంచామన్నారు. ఈక్రమంలో నకిలీ పత్తి విత్తనాల ముఠా గుట్టు రట్టైందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం చంద్రుగూడెంతో పాటు గుంటూరు జిల్లా తెనాలి, బపాట్ల నుంచి స్థానిక వ్యాపారులు కొందరు నకిలీ పత్తి విత్తనాలు కొనుగోలు చేసి ఏన్కూరుతో పాటు పరిసర గ్రామాల్లో అమ్మకాలు సాగిస్తున్నారన్నారు. ఏన్కూరు గ్రామానికి చెందిన గాజుల నరసింహారావు వ్యక్తి ఎటువంటి అనుమతులు లేకుండా రైతులకు పత్తివిత్తనాలు అమ్ముతున్నాడని తమకు సమాచారం రావడంలో దాడులు చేసి పట్టుకున్నామన్నారు. అతని నుంచి 450 గ్రాముల అడ్వాన్స్ 555 పేరుతో ఉన్న నకిలీ పత్తి విత్తనాలు పట్టుకుని సిజ్ చేశామన్నారు. ఆంధ్రా నుంచి 400 రూపాయలకు విత్తనాలను కొనుగోలు చేసి ఇక్కడి రైతులకు 1200 రూపాయలకు విక్రయిస్తున్నాడని తమ విచారణలో తెలిందన్నారు. కల్లూరు ఎస్సై హరిత నేతృత్వలో కొందరు సిబ్బందిని బృందంగా ఏర్పాటు చేసి విచారించగా ఎన్టీఆర్ జిల్లా మైలవరం సమీపంలోని చంద్రుగూడెం గ్రామంలో శాలివాహనా అనే వ్యక్తి తన ఇంటి వద్ద నకిలీ పత్తి విత్తనాలు తయారుచేస్తున్నట్లు గుర్తించామన్నారు. కర్ణాటక రాష్ట్రం నుంచి అడ్వాన్స్ 555 పేరుతో ఉన్న పత్తి విత్తనాలను తీసుకువచ్చి వీటిని రైజోబెల్ మిశ్రమాన్ని కలిపి ఆరబెట్టి అనంతరం వాటిని ప్రత్యేక కవర్లలో సిల్ చేసి గాజుల నరసింహారావుతో పాటు మరికొందరు ఏజెంట్లతో రైతులకు విక్రయిస్తున్నట్లు తమ విచారణలో తెలిందన్నారు. అతని ఇంటి వద్ద నిల్వ ఉంచిన ఒక క్వింటా రైజోబెల్ మిశ్రమం కలిపిన పత్తి విత్తనాలతో పాటు అరుణోదయ లేబుల్‌తో ఉన్న 450 గ్రాముల బరువు ఉన్న 272 ప్యాకెట్లు, సిల్ చేసేందుకు వినియోగించే రెండు మిషన్లు, వెయింగ్ మిషన్, అరుణోదయ పేరుతో ఉన్న కవర్లు, రెండు లీటర్ల రైజోబెల్ మిశ్రమం స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు.

**రెపల్లె వాడాలో ..**

అదేవిధంగా రెపల్లె వాడ గ్రామ శివారులోని వెనిగండ్ల శ్రీహరిరావు అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో తనిఖీలు నిర్వహించగా కేజి బరువువున్న 210 ప్యాకట్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శ్రీధర్‌రావు అనే వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు అతని అనుచరుడు, ఏన్కూర్‌కు చెందిన ఇమ్మినేని కిషోర్ అనే వ్యక్తి ఇంటి వద్ద నిల్వ ఉంచిన సుమారు 120 కిలోల నకిలీ పత్తి విత్తనాలు, తయారీకి ఉపమోగించే రైజోబెల్ కెమికల్, వెయింగ్ మిషన్ స్వాధీనం చేసుకున్నట్లు సిపి వివరించారు. గత కొంత కాలంగా వెనిగండ్ల శ్రీహరిరావు బాపట్ల జిల్లాలో ఉన్న తన బంధువు లక్ష్మీనారాయణ నుంచి 800 రూపాయలకు నకిలీ విత్తనాలు తెచ్చి ఏన్కూర్‌లో రైతులకు 2600 విక్రయిస్తూ లాభ్ధి పొదుతున్నట్లు తమ విచారణలో తెలిందన్నారు. అదేవిధంగా ఏన్కూరులో స్థానిక ఎస్సై నేతృత్వంలో జరిగిన సోదాలలో పోలేటి కోటేశ్వరరావు అనే వ్యక్తి ఇంటి వద్ద నిల్వ ఉంచిన 20 ప్యాకెట్ల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి గురించి ఆరా తీయగా ఆధ్రప్రదేశ్ రాష్ట్రం తెనాలి నుంచి తీసుకువచ్చి స్థానికంగా విక్రయిస్తున్నట్లు అంగీకరించాడని పోలీసు కమిషనర్ సునిల్‌దత్ వెల్లడించారు. అరెస్ట్ అయిన వారిలో ఏన్కూర్, హిమాంనగర్‌లకు చెందిన వెనిగండ్ల శ్రీహరిరావు, ఉమ్మినేని నరేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా ఇంకోల్లూ మండలం భీమవరం గ్రామానికి చెందిన అన్నెం లక్ష్మీనారాయణ, హిమాంనగర్, రేపల్లెవాడలకు చెందిన గుగులోతు గోపి, వరదబోయిన రమేష్, తాంబళ్ల నవీన్‌లు ఉన్నారు. ఈ సమావేశంలో సిపి వెంట కల్లూరు ఏసిపి రఘు, సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తులింగం, ఎస్సైలు రఫీ, హరిత ఉన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు**




**ప్రజాపక్షం/వైరా:** నకిలీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలను రైతులు అందించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు అన్నారు. వైరాలో శుక్రవారం మండల ముఖ్య నాయకుల సమావేశం రేమల్లి నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో యర్ర బాబు మాట్లాడుతూ వ్యవసాయం పనులు ఈ సంవత్సరం తొలకరి వర్షాలు రుతుపవనాలు ముందుగా వస్తున్న నేపద్యంలో రైతులు వ్యవసాయ సీజన్‌ను ముందుగా ప్రారంభించి ఇప్పటికే దుక్కులు దున్ని విత్తనాలు వేయుటకు సిద్ధమవుతున్నారని ఆయన అన్నారు. నకిలీ విత్తనాల విక్రయదారులు అక్రమార్కులు అదునుగా తీసుకొని వివిధ రకాల కొత్త కంపెనీల పేర్లతో రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎంతో ఆశతో ఎక్కువ దిగుబడి వస్తాయని చెప్పి మోసగాళ్లు చెప్పే మాటలు విని నకిలీ విత్తనాలు కొని తీవ్రంగా ప్రతి సంవత్సరం నష్టపోతున్నారని అన్నారు. ముందస్తుగా నకిలీ విత్తనాల పేర్లతోటి మార్కెట్‌లో బహిరంగ నకిలీ విత్తనాలు అమ్ముతున్న విక్రయదారులను అరికట్టడంలో సంబంధిత శాఖ అదికారులు విఫలమయ్యారని అన్నారు. నకిలీ విత్తనాల అమ్మకందారులపై గతంలో అరకొర కేసులు పెట్టి చేతులు దులిపేసుకోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నకిలీ విత్తనాల విక్రయదారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు మాత్రం నిమ్మకి నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ విస్తృతంగా మార్కెట్‌లో దొరికేటటువంటి నకిలీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలను సరఫరా చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని యర్రా బాబు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, రైతు సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, గారపాటి అశోక్, ఆదూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురంలో రోడ్ల పక్కన చెత్త తొలగింపు






కెజి సిరపురం పారిశుద్ధ్యంపై పట్టింపు ఏది..?

-సిరిపురంలో అధికారుల నిర్లక్ష్యం పారిశుద్ధ్యానికి శాపం
-ప్రభుత్వ ఆదేశాలు అమలు ఎక్కడ?



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం కెజి సిరిపురం గ్రామంలో రాజన్న కాలనీలో పారిశుద్ధ్యంపై పట్టింపు ఏది, ఎక్కడ అనే శీర్షికను ప్రజాపక్షం దినపత్రికలో ప్రచురించడం జరిగింది. ఈ కథనానికి స్పందించిన అధికారులు రాజన్న కాలనీలో రోడ్ల ప్రక్కన ఉన్న పిచ్చి మొక్క తొలగించడంతో పాటు త్రాగునీటి పంపు వద్ద కూడా చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. గత కొంతకాలంగా ఈ కాలనీలో పారిశుద్ధ్య సమస్యల పేరుకుపోయిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ప్రస్తుతం సమస్యలు పరిష్కరించే దిశగా అధికారులు పనులు ప్రారంభించడం జరిగింది. పంచాయతీ కార్యాలయం చుట్టూ పెరిగిన పెద్ద చెట్లను కూడా చెట్ల మొక్కలను కూడా తొలగించారు. గ్రామంలో డ్రైనేజీ సమస్యలను కూడా పూర్తిగా పరిష్కరించే విధంగా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అంగరంగ వైభవంగా ప్రతిష్ట మహోత్సవం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** మండలంలోని రాయగూడెం గ్రామంలో శుక్రవారం నాభి శిల బొడ్రాయి పున ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా జలబిందెల కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బలిహరణ కార్యక్రమంలో యువకులు ఉత్సవాహంగా పాల్గొన్నారు. బొడ్రాయి ఊరేగింపు లో గ్రామంలో భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆటా, పాటలతో సందడితో వేదమంత్రోచరణ నడుమ ఊరేగింపు నిర్వహించారు. బోడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తీగ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ పతానాపు నాగయ్య, గ్రామ పెద్దలు బోయిన వేణు, తీగ రమణయ్య, వెన్నబోయిన శ్రీను, డేగల రోశయ్య, బోయిన బలరాం, నంబూరు నరేష్, గొడుగు చంద్రయ్య, తీగ వెంకట్రామయ్య, లక్క నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే డా. మట్టా దంపతులు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణ పరిధిలోని కొమ్మేపల్లి కాలనీలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జెండాను సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి, డా.దయానంద్ దంపతులు ఎగురవేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఈ దేశానికే ఆదర్శమన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండా సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రతి ఇంటిపై ఎగరాలని, కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజలు పార్టీ అని, పేద ప్రజల ప్రభుత్వం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర మంత్రి భట్టి, తుమ్మల, పొంగులేటిల ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్రం, సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కార్యక్రమం అనంతరం కొమ్మేపల్లి కాలనీ ప్రజల సమస్యలు తెలుసుకోవటంతో పాటు, కాలనీలో పర్యటించి సమస్యలు పరిశీలించారు. తక్షణమే సింగరేణి పిఓతో మాట్లాడి సమస్యలు పరిష్కారంలో భాగంగా పునరావాసంలో పొందుపరిచిన కనీస సౌకర్యాలైన త్రాగు నీరు, డ్రైనేజి సమస్య తదితర పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, కమల్ పాషా, పింగుల సామ్యూల్ పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పు కుదించితే సహించేదిలేదు..





**-60 అడుగుల వెడల్పుతో రోడ్డుకు ఇరుప్రక్కలా బౌండరీలు వేయాలి**
**-అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలి**
**-భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేయాలి**
**-అఖిలపక్ష రాజకీయ పార్టీల డిమాండ్**
**-26 అడుగుల రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేత**



**ప్రజాపక్షం/వైరా:** వైరా రింగు రోడ్డు నుండి వైరా ప్రాజెక్ట్ కుడి కాల్వ వరకు 26 అడుగుల వెడల్పుతో జరుగుతున్న రోడ్డు నిర్మాణం పనులను అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం నిలిపివేయడం జరిగింది. ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించి 80 సంవత్సరాల క్రితం వైరా ప్రాజెక్ట్ నిర్మాణ పనులు జరుగుతున్న అప్పటి నుండి నేటి వరకు వైరా రిర్వాయర్ వెళుల రోడ్డు 100 అడుగులు వెడల్పు ఉంటుందని పూర్వీకులు చెబుతున్నారు. అట్టి రోడ్డుకు నిర్మాణ పనులు ప్రతిపాదించిన ఆనాటి పాలకవర్గం 100 అడుగుల వెడల్పు ఉన్న రోడ్డును 60 అడుగుల వెడల్పుకు కుదించి నిర్మాణ పనులకు ప్రతిపాదనలు పంపించారు. నిధులు మంజూరై పనులు ప్రారంభించిన నేటి పాలకులు 60 అడుగులు వెడల్పు రోడ్డును 26 అడుగులకు కుదించి నిర్మాణ చేపట్టారు. ఈ రోడ్డుకు ఇరుపక్కలా 10 అడుగుల రోడ్డు బిటి వేయాలని, రోడ్డు మధ్యలో రెండు అడుగులు డివైడర్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, ఎస్టిమేట్ కాఫీలు ఉన్నట్లు నిర్మాణం చేస్తున్న అధికారులు, కాంట్రాక్టర్లు చెబుతున్నారు. ఈ నేపద్యంలో గతంలో నిర్ణయించిన ప్రకారం అవరై అడుగుల రోడ్డు నిర్మాణం చేయాలని, 60 అడుగుల వెడల్పుతో బౌండరీ రాళ్ళు వేస్తూ రోడ్డు ఫార్మేషన్ చేయాలని, నిధులు మంజూరైన దానిని బట్టి కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో పనులు నిలిపివేయడం జరిగింది. తక్షణమే భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వైరా ప్రాజెక్ట్ ఆనకట్ట సంబంధించిన రోడ్డు నిర్మాణం చేపట్టాలని, వైరా ప్రాజెక్ట్ పర్యాటక కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతుందని, రిజర్వాయర్ ప్రదేశాల్లో ప్రస్తుతం మార్నింగ్ వాకర్స్ రద్దీ కూడా బాగా ఎక్కువగా ఉందని, కావున వైరా రిజర్వాయర్ వెళ్లు రోడ్డును నాణ్యతగా ఉందని, కావున వైరా రిజర్వాయర్ వెళ్లు రోడ్డును నాణ్యతగా నిర్మాణం చేయాలని, సరైన పద్ధతిలో, సరైన కొలతలతో రోడ్డును నిర్మించాలని అఖిలపక్షం రాజకీయ పార్టీలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు చెరుకూరి చలపతిరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సిపిఐ ఎం సీనియర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు, పట్టణ నాయకులు బొంతు సమత, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్‌రావు, యనమద్ది రామకృష్ణ, అమరనేని కృష్ణ, టిడిపి నాయకులు బొల్లేపల్లి శ్రీనివాసరావు, సూర్యదేవర వెంకటకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** త్వరలో వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ సూచించారు. శుక్రవారం అశ్వారావుపేట ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో మండల రైతులకు 50శాతం సబ్సిడీతో జనుము, జీలుగు విత్తనాలు పంపిణీని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు భూసారం పెంచి వారి పెట్టుబడి ఖర్చులు తగ్గి లాభదాయకమైన వ్యవసాయానికి చేయూతనివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం 50 సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని రంగాల్లో తోడ్పాటు అందిస్తోందని, నాయకులు, అధికారులు కూడా రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. త్వరలోనే విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నాణ్యమైన వరి విత్తనాలు పంపిణీ చేయటం జరుగుతుందని తెలిపారు. అవసరమున్న అర్హులైన రైతులు సమీప సహకార సంఘాన్ని సంప్రదించాలని కోరారు. నకిలీ విత్తనాలతో మోసపోకుండా జాగ్రత్త వహించాలన్నారు. అధికారులు కూడా నకిలీ విత్తనాల కట్టడికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అశ్వారావుపేట మున్సిపాల్టీ పరిధిలోని పేరాయిగూడెం గ్రామాన్ని సందర్శించి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న అదనపు భవనాల పనులను పరిశీలించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీచేశారు. అదే గ్రామంలో ఇటీవల వివాహం జరిగిన నార్లపాటి బాబు కుమారుడు నవీన్, సౌజన్య నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం నార్లపాటి రాంబాబు కుమార్తెల ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైరా బ్రిడ్జి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**-బ్రిడ్జిపై నుంచి పడ్డ లారీ, కారు**
**-ప్రాణాలతో బయటపడ్డ ఓ కుటుంబం**




**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం స్టేజిపినపాక సమీపంలోని వైరా నది బ్రిడ్జి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఖమ్మం నుంచి సత్తుపల్లి వైపు వెళుతున్న ఇనుప సువ్వల లారీ రాజమండ్రి నుండి హైదరాబాద్ వెళుతున్న కొబ్బరి బోండాల వ్యాన్ ఢీకొట్టింది వ్యాన్ వెనుక వస్తున్న మరో కారును ఢీకొని బ్రిడ్జిపై నుంచి క్రిందపడిన సంఘటన చోటు చేసుకుంది. వివకాల్లోకి వెళితే కారును ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. బ్రిడ్జిపై నుంచి లారీ కారు క్రింద పడిపోగా కొబ్బరికాయల వ్యాను పూర్తిగా ఈ ప్రమాదంలో రెబ్బవరం గ్రామానికి చెందిన ఒక కుటుంబం ప్రాణాలతో బయటపడింది. స్వల్ప గాయాలతో ఇద్దరిని హాస్పిటల్‌కు తరలించారు. వివరాల్లోకి వెళితే రెబ్బవరం గ్రామానికి చెందిన మొగలిశెట్టి రాజశేఖర్, కోటేశ్వరరావు , గీత వారిద్దరి పిల్లలు తేజశ్రీ, జ్యోతి తిరువూరు వెళ్లి తిరిగి వైరా వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. బ్రిడ్జిపై నుండి కారు పడిపోవడంతో నుజ్జు అయింది. కాని ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణహాని జరగకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం జరిగిన సంఘటన చూస్తే ఎలా బయటపడ్డారు అని ఆశ్చర్యాన్ని గురిచేసింది. ఎందుకంటే ప్రమాదం తీరు ఆ విధంగా కనిపిస్తుంది. విషయం తెలుసుకున్న వైరా ఎస్సై రామారావు పోలీస్ సిబ్బందితో అక్కడికి వెళ్లి కారులో చిక్కుకున్న వారిని బయటకు తీసి 108లో చికిత్సకు తరలించారు. రోడ్డుపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న ప్రజలు పెద్ద ఎత్తున వైరా బ్రిడ్జి వద్దకు చేరుకున్నారు.

# 6 నెలల గర్భిణికి 9 నెలల రిపోర్టులు




**-ఆల్ఫా స్కానింగ్ సెంటర్‌లో తారుమారైన రిపోర్టులు**
**-పేర్లు చూడకుండానే మందులు రాసిన వైద్యురాలు**
**-కడుపు నొప్పితో మరోమారు పరీక్షలకు వచ్చిన గర్భిణి**
**-ఆసుపత్రి, స్కానింగ్ సెంటర్ నిర్వాహకులపై ఆగ్రహం**




**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లిలో ఆసుపత్రి, స్కానింగ్ సెంటర్ నిర్వాహకుల ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయి. వచ్చిరాని వైద్యంతో ప్రజల ప్రాణాలు కొందరు వైద్యులు గాల్లో కలుపుతుండగా, మరి కొందరు తప్పుడు రిపోర్టులతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వివరాల్లోకెళితే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటకు చెందిన ఆరు నెలల గర్భిణీ పండూరి అనూష వైద్య పరీక్షల నిమిత్తం ఈ నెల 19న సత్తుపల్లి పట్టణంలోని లలిత కుమారి హాస్పిటల్ కు వచ్చింది. పరీక్షించిన వైద్యురాలు, ఆల్ఫా స్కానింగ్ సెంటర్ కు రిఫర్ చేశారు. వైద్యురాలి సూచన మేరకు ఆల్ఫా స్కానింగ్ కు వెళ్లిన అనూషకు స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు స్కానింగ్ నిర్వహించారు. ఇక్కడ వరకు అంతా బాగానే ఉన్నా ఇక్కడే అసలు చిక్కు వచ్చి పడింది. 6 నెలల గర్భిణీకి స్కానింగ్ చేసిన సెంటర్ నిర్వాహకులు జ్యోతి అనే 9 నెలల గర్భిణీ రిపోర్టులను జత చేసి అందజేశారు. స్కానింగ్ రిపోర్టులతో వైద్యురాలు వద్దుకు వెళ్ళిన అనూషకు సదరు వైద్యురాలు రిపోర్టులు పరిశీలించి మందులు రాశారు. అక్కడనుండి ఇంటికి వెళ్లిన అనంతరం మందులు వాడుతున్న క్రమంలో సదరు గర్భిణీకి కడుపులో నొప్పి రావడం మొదలైందని, ఈ క్రమంలో వారం అనంతరం స్కానింగ్ సెంటర్ నుండి ఫోన్ చేసి తమ రిపోర్టు ఒకటి మీ వద్ద ఉండిపోయిందని తెచ్చి ఇవ్వాలని తెలిపారని, అదేమిటని పరిశీలించగా అనూష కు బదులు జ్యోతి అనే గర్భిణీ రిపోర్టు ఉండటంతో అవ్వాక్కై వెంటనే సదరు వైద్యురాలు వద్దకు వచ్చి ప్రశ్నించగా తనకేమీ తెలియదని తాను పేర్లు చూడలేదని మీరు స్కానింగ్ సెంటర్ నిర్వాహకులను అడగాలని చెప్పడంతో, అక్కడికి చేరుకున్న గర్భిణీ, గర్భిణీ భర్త, కుటుంబ సభ్యులు ఇదేమిటని ప్రశ్నించగా దురుసుగా సమాధానం చెప్పారని, ఇది చిన్న తప్పే కదా ఎందుకు ఇంతలా అరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారని బంధువులు వాపోయారు. తప్పుడు రిపోర్టు ఇవ్వడమే కాకుండా, తమపై వాగ్వివాదానికి దిగటం ఏమిటని తల్లి, బిడ్డకు ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత తీసుకుంటారని ప్రశ్నించారు. వాదన జరుగుతున్న సమయంలో సదరు వైద్యురాలు, స్కానింగ్ సెంటర్ నిర్వాహకులకు ఫోన్ చేసి మాట్లాడడం పలు అనుమానాలకు తావిచ్చింది. తక్షణమే బంధువులు విషయాన్ని మీడియా దృష్టికి తీసుకురాగా, విషయం తెలుసుకున్న రిపోర్టర్లు స్కానింగ్ సెంటర్ నిర్వాహకులను ప్రశ్నించగా పొరపాటు జరిగిందని, అది తప్పు కాదని, రిపోర్టులు మిస్ ప్లేస్ అయ్యాయని, కావాలంటే మరల స్కానింగ్ చేసి రిపోర్టు ఇస్తామన్నారు. ఈ సమయంలో మరల స్కానింగ్ సెంటర్ నిర్వాహకులకు గర్భిణీ కుటుంబీకులకు మధ్య చిన్న వాగ్వివాదం జరిగింది. అనంతరం స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు మరలా స్కానింగ్ చేసి రిపోర్టును పంపించగా పరీక్షించిన వైద్యురాలు 15 రోజులకు సరిపడా మందులు ఇచ్చి పంపడమే కాకుండా, మరోసారి మా ఆసుపత్రికి రావద్దని చెప్పారని గర్భిణీ భర్త పండూరి కిరణ్ తెలిపారు. సత్తుపల్లి ఆసుపత్రి, స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు తీరుపై డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ సీతారాములు వివరణ కోరగా రిపోర్టులు తనకు పంపితే ఎంక్వయిరీ చేస్తారని తెలిపారు. సత్తుపల్లిలో ఆసుపత్రి నిర్వహణ నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలు పోతుండగా, రిపోర్టుల తారుమారుతో కూడా ప్రాణాలు పోయో పరిస్థితి వచ్చిందని మేధావులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సత్తుపల్లిలోని ఆసుపత్రులపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# పెరిగిన కౌలు వేలం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** మండల కేంద్రం లోని శ్రీ ఉత్తరేశ్వరస్వామి దేవాలయం కు చెందిన భూముల కౌలు వేలం పాటలో ఈ ఏడాది కౌలు పెరిగింది. సర్వే నెంబర్ 60, 62 లోని 3.29 ఎకరాల భూమి కి సంబంధించి శుక్రవారం దేవాలయంలో వేలం పాటు కౌలు నిర్వహించారు. కాగా గతేడాది రూ.30 వేల కు పాటలో కైవసం చేసుకున్నారు. ఈ ఏడాది నిర్వహించిన పాటలో రెట్టింపు పెరిగింది. రూ.67 వేల కు కౌలు లో సాధించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఈవో కాముని శ్రీకాంత్, దేవాదాయ శాఖ పర్యవేక్షకులు వెంకటేశ్వరరావు, ఆలయ పూజారి శివయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు. నేడు రాజగోపాలస్వామి దేవాలయం భూములు కౌలు వేలం మండల కేంద్రంలోని రాజగోపాలస్వామి దేవాలయం కు చెందిన నేలకొండపల్లి, బోదులబండ లో ఉన్న భూముల కౌలు వేలం నిర్వహిస్తున్నటు ఈవో శ్రీకాంత్ తెలిపారు. ఆసక్తి గల రెతులు వేలం పాటలో పాల్గొన్నాలని సూచించారు.